7685

శ్రీ ఆంధ్రసర్వస్వము

సచిత్రమాసపత్రిక

సంపాదకుఁడు

ఏడిది వేంకటరావు

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము

[illegible]

—[illegible]

రామచంద్రపురము

సంపుటము ౧ | సంచిక ౧౨





ఆశీర్వాదము

[అనుముల వేంకటశేషకవిగారు]

సీ. ఇంతవఱకు కాలమే గాని పట్టెల్లొ పడి నూ
పములోకంబు మాసంబుల పాయ మిందె;
మొదలిడున్న బాలాస్త్రములు తొలంగఁ;
బండితవిమర్శక కవీంద్రుల చెలి యాజ్ఞ
మూల పుట్టెద నింకెన్నొంత పైగ్రావాలె;
రాముని నొక్కింతకళ నిచ్చి; ముందుగాఁగ
ధియాను, గౌరవనయేటికి! వలదింక —
యాంధ్రకవుల దివ్యపదంబుగాఁగ
యాంధ్రకవిసంఘముల కవిత్వవ్యాప్తిఁగాఁగ
యాంధ్రపుత్రుల పేటికృత్యములఁగాఁగ
యాంధ్రపసిబాలల భక్తిభావములఁగాఁగ
యాంధ్రపతి సుమనోజ్ఞ వృత్తములుగాఁగ
యాంధ్రభాషాంగనా భాగ్యోదయంబుగాఁగ
యాంధ్రమున గాన మొనరించు చందమొప్ప
"యాంధ్రసర్వస్వపత్రికా!" యలరవమ్మ!
ఒకటిరెండు పర్యాయము లరకమాని
పొంకపు చెడి వలచెత్త పత్రికలటు
గాక శాశ్వతపుఖ్యాతిఁ గాంచుమమ్మ
మంచిమంచి వ్యాసంబుల మించి రేఁగి
ప్రకాశమదవిత్వ; శాశ్వతఁ గాంచఁగల్గు
పేరుఁబ్రఖ్యాతిఁ దృఢలోన పేరుపారఁ
బ్రాంచూచోట యుత్తమరీతి నెక్కుమిన్నై
"యాంధ్ర సర్వస్వపత్రికా!" యలరవమ్మ!

కీ. శే. దామెర్ల రామారావు గారు

[నిడమర్తి సత్యనారాయణమూర్తిగారు]

(సారస్వత సమాజము)

పూర్వదిక్కున కాంతిరేఖను
పూర్వ తెచ్చెను గగనతలమున
తీర్చిదిద్దెను దిశలపుటలను
పూర్వబింబము

తమ్ముడా

ఆంధ్రదేశము నందు మొదటగ
గౌతమీ వాఃకణమునందున
మొలకలెత్తెను తెలుగుపలుకుల
దివ్యదినమణి;

తమ్ముడా

ఉదయగిరి శిఖరాననిక నయి
బాలభానుడు తెలుగుచిత్రము
రచన చేసెను ప్రజలు మెచ్చిరి
చూడ నిమ్మిట

తమ్ముడా

ఆంధ్రదేశము నందు మొటగ
గౌతమీ వాఃకణమునందున
చిగురుపట్టెను చిత్రకళల ప్ర
వాళరక్తము

తమ్ముడా

విరిసి పడుచు రంగులలరెను
శృంగరాజము లలరిపాడెను
కొంగుజారిన వంకపొడ్డున
పదిగు కదంబమటు

తమ్ముడా

కంటకావని కమ్మతావుల
మింట [illegible] పూవులనుచు [illegible]
జంట మెరసెను సు[illegible]
మాతృపూజల

తమ్ముడా

ఆ సమ్మోద వెలుగు తారక
గతులు దప్పెను తాల్మి మన్నవి
కాంతిపుంజము గదలకిమ్మదు
చూడు మీ యిటు
తమ్ముడా

విడివిడిగ నీ కన్నె మొగ్గల
పెదవులదరిమి కుసు పోలకన్నీ
రెడలు మండగ చూడనిప్పుడు
చిత్రమేమిది యొ
తమ్ముడా

వెలుగు వెలిగెను వెర్రి తారక
యేమి మెరుగును రాలి పడునని
కాలగర్భము లోకటి గూడగ
తిప్ప తోక్కమె
తమ్ముడా

ఏమిమేమను యింత నోసని
పాము కొల్పగ ఉదయ సుందర
నలము కాంతులె యస్తమానమున
నలము కొనుటను
తమ్ముడా

క్రూరకర్ముడు కాలపురుషుడు
మాదినంత నె మార్పు తెచ్చును
జరుగనీయడు జగము మెల్లగ
నేమి నోద్యమొ
తమ్ముడా

చూడి దుఃఖము నసహించుట
చూపి దుంచుట కింకేమేలది
మాడు మీయిటు పేడిమూగల్ల
తోలగు కాంతుల
తమ్ముడా

౨

"మృదులకుసుమవల్లి పొదలియుం బొదలకుండ
దొగరుజిగురాకు తోంచియుం దోంపకుండ
దొడగుసునుమొగ్గ తొడిగియుం దొడగకుండ
నురుచిరకుసుమంబు విరిసియు విరియకుండ
సౌఁదవపిందియు పుట్టియుం బుట్టకుండ
మధురమధుమాసమునసె గ్రీష్మంబు దోంచ
వడిగాలిచేత నాతపముచేతఁ
గాలకళమున వసివాడి తూలుచుండఁ
గన్నుగలవారు హృదయంబుఁ గన్నవారు
కష్టసుఖముల భేదంబుఁ గన్నవారు
కనుపుస్తులుగ బిడ్డలఁ గన్నవారు
[illegible] శోకమగ్రుఁ బరవఁజేసి
[illegible] విదురుకుంత
బందతిమున నూరక యుండఁగలరె?"

—శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు

రామారావు ప్రశాంత పేశల రమణీయమూర్తి. కనువిందైన కలకలలాడు వర్చస్సుగలవాఁడు. ఐక్య పలచని సొమ్ముపైన విగ్రహము.

రామారావు ప్రథమశాఖా నియోగి బ్రాహ్మణుఁడు, అతఁడు 1897వ సంవత్సరము మార్చి 8వ తేదీని స్వగ్రామమగు రాజమహేంద్రవరమున జన్మించెను. రామారావు తండ్రి రమణారావు ఆంగ్లేయ సాంప్రదాయములు బాగుగ తెలిసిన ఆయుర్వేద వైద్యుఁడు; మొక్కవోని సంఘసంస్కరణాభిలాషి; వీరేశలింగము పంతులు అనుయాయులలో నొకఁడు.

రామారావు రమణారావు రెండవకుమారుఁడు. వారు నలుగురు అన్నదమ్ములు, ఒకరు అప్పచెల్లెండ్రు. రామారావు జ్యేష్ఠసోదరుడు [illegible] రావు [illegible]

మిగిలిన ఇద్దరు తమ్ములును చదువుకొనుచున్నారు. అప్పచెల్లెండ్రు ఐదుగురు. పెద్దామె ఇంటరుమీడియేటు పరీక్ష ప్యాసై గవర్నమెంటు గరల్సు స్కూలులో ఉపాధ్యాయినిగా ఉన్నది. రెండవయామె క్షయరోగముచే పరలోకగతురాలైనది. మూడవయామె చిగురుపాటి హనుమంతరావు భార్య. హనుమంతరావుగారిని తెలియనివారు అక్షరాస్యులైన ఆంధ్రులలో ఎవ్వరును ఉండరు. [illegible] గాంధి మహాత్ముని ప్రతినిధులలో ముఖ్యుడు. మిగిలిన ఇరువురు చెల్లెండ్రలో ఒకయామె స్కూలు ఫైనలు పరీక్ష ప్యాసు చేసినది. అయినను [illegible] పేరు [illegible] కీర్తివి. స్త్రీ విద్యాభిమానియైన [illegible] అయిదుగురు పుత్రికలను ఉన్నత[illegible] చెప్పించి [illegible] చేయ్యెను.

రామారావు చిన్నతనములో చాల బలహీనుడుగా ఉండువాడు. కాని విద్యాబుద్ధులు నేర్చిన పిమ్మట సాము కసరత్తులు చేసి ఆరోగ్యమును పొంది బలశాలి యయ్యెను.

స్కూలులో చదువుకొను కాలములో రామారావు ముఖ్యుడుగా ఉండేవాడు కాడు. పరీక్షలలో పలుమారు తప్పుచు వచ్చుచుండెను. చిన్నతరగతు లన్నియు రాజమహేంద్రవరములోని మ్యునిసిపల్ లోవరుసెకండరీ స్కూలునందు చదివెను. అటుపైన ట్రెయినింగు కాలేజీలో చదివెను. అయిదో ఫారముతో ఈతని ఆంగ్ల విద్యాభ్యాసము కొనా[illegible] చేసినది. ఈతడు చదువుచున్నంత కాలము తల్లిదండ్రులు మెల్లగ ఈతనిని తెలివితక్కువాడు అనుకొనువారు.

రామారావు చిన్నతనమునుండి బొమ్మలను చేసేవాడు. వారపుపుస్తకములలోని బొమ్మలను చూచి మాతృకలకంటె గొప్పగా మారుబొమ్మలను వ్రాసేవాడు. ఈలాగున బొమ్మలు వ్రాయుటకు అతను [illegible] స్కూలునుండి పారిపోయేవాడు కూడాను. అనుదినము ఈతని [illegible] [illegible]. [illegible] పుడమైన దేశీయనాయకుల బొమ్మలను పెద్దపెద్దవి వ్రాసేవాడు. అన్నయైన వేంకటరావు నాతని చిత్రకళాభిమాని అగుటచేత మిక్కిలి మెచ్చుకొనేవాడు.

రామారావు చిన్నతనమునుండి చిత్రకళ యొక్క వాతావరణములో పెరిగెనని చెప్పవచ్చును. రామారావు తండ్రి [illegible]రావు మంచి చిత్రకళాభిమాని. అన్నయైన వేంకటరావు ఒకసారి సరదాగా డ్రాయింగు పరీక్షకు వెళ్ళి మన రాజధానిలో ఫస్టుగా వచ్చి ఆశ్చర్యము కలిగించెను. అతనికి చిత్రకళ అంటే మిక్కిలి అభిమానము. రామారావు మేనమామయైన గాడిచర్ల నారాయణమూర్తికూడ గొప్ప చిత్రకళాభిమాని. ఈతని యొద్దనే రామారావు మొదట చిత్రలేఖనము నేర్చుకొన్నది.

పిమ్మట రామారావు అచిరకాలముననే చిత్రవిద్యయందు అనంతకౌశలమును సంపాదించెను. హిందూడ్రమెటికల్ కంపెనీ చిత్రకారుడైన ఎ. యస్. రాముతో పరిచయము కల్గించుకొని అతనియొద్ద కొన్నాళ్లు శుశ్రూషచేసి; పిమ్మట యువజన చిత్రకళా సంఘమును స్థాపించి, నూనెరంగులతో పటముల చిత్రించుచు, రాయల్ ఎకడమిల్ యాన్యువల్సు నుండి చిత్రములు వ్రాస్తూ చిత్రకళను పెంపొందించుచుండువాడు.

ఈసమయమున రామారావునకు కూల్డ్రే దొరతో పరిచయము కల్గెను. పరిచయము క్రమముగా పరిణమించినది. కూల్డ్రే దొర స్వయముగా చిత్రకారుడు. అతనికి ప్రకృతిచిత్రములమీద ప్రీతి మెండు. కాశ్మీరదేశములోని రమ్య దృశ్యమును ఒకదానిని కూల్డ్రే దొర చిత్రించెను. స్నేహితుడొకడా చిత్రముచూచి దానిమీద కన్నువేసెను. అది తనకు ఇచ్చివేయుటకు దొరకు సమ్మతము లేకపోయినది. దానికి మారుకాపీ వ్రాయించి ఇచ్చెదనని చెప్పెను. అనకొని రామారావు వ్రాయుటకిచ్చెను. రామారావుపనిచేసిన తనయొక్క [illegible] [illegible]. అసలు బొమ్మకంటె కాపీగా నుండెను. అసలు బొమ్మ [illegible] స్నేహితునికిచ్చెను. దొర

నీకిష్టమువచ్చినది తీసికొనుమని చెప్పెను. స్నేహితుడు అసలు కాపీ తీసికొనవలెననుకొనక రామారావు చేసిన చిత్తరువు తీసికొనెను. ఇది పరికించినచో చిత్రకళయందు రామారావు హస్తనైపుణ్యము తేటపడగలదు.

కూల్డ్రేదొర ప్రోద్బలముచే రామారావు తల్లిదండ్రు లాతనిని బొంబాయి జీజీబాయి చిత్రకళా విద్యాలయమునకు పంపుట కనుమతించిరి. అందుల కగు ధనవ్యయములో కూల్డ్రేదొర కొంత భరించెను.

1916లో రామారావు బొంబాయిలోని చిత్రకళా విద్యాలయములో మూడవతరగతిలో జేరి క్రమముగా పైతరగతులలోకూడ కృషిచేసి అనంతకౌశలమును గడించెను. కళాశాలాధ్యక్షుడగు బర్న్సు రామారావుని అభిమానించువాడు. ఈ కాలముననే ఈతడు నానారంగుల చిత్తరువులనే గాక నీటిరంగుల బొమ్మలను వ్రాయుటయందుకూడ పరిశ్రమచేసెను. మఱియు సంగీతవిద్యయందు విశేష పరిశ్రమ చేసెను.

కూల్డ్రేదొర ప్రోత్సాహముచేతనే రామారావు ప్రాచీన శిల్పమందిరములను చూచుటకు 1918లో బయలుదేరెను. అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటా నాశిక గుహాలు మందిరములు సందర్శించెను. అందు అజంతా శిల్పనైపుణ్యమాతని ప్రత్యేకాభిమానమును చూఱగొనియెను. భిన్ననగరము ద్వారక మొదలగు పట్టణములను అచ్చటి గుజరాతీ స్నేహితునితో దర్శించెను.

పిమ్మట ఈతడు కలకత్తాకు పోయెను. వంగీయ చిత్రరచనా విధానమును విమర్శన దృష్టితో పరామర్శించెను. ఈ పరామర్శతో నాతనికి వంగ చిత్రములయెడ ఏవగింపు కలిగెను. ప్రత్యేకము మహారాష్ట్రచిత్రకళను అనుకరింపక గాని, కేవలము వంగ చిత్రములను అనుసరింపకయే రామారావు భావరూపములకు సమన్వయము కుదిర్చి చిత్రముల వ్రాసి ఆంధ్రచిత్రవిద్యకు వ్యక్తిత్వము సంపాదించెను.

1920సంవత్సరము మొదలు బొంబాయి కలకత్తా మద్రాసునగరములందు జరిగిన చిత్రకళా ప్రదర్శనములలో రామారావునకు ఉత్తమ బహుమానములు వచ్చెను. రాజమండ్రి కాకినాడలలో జరుపబడిన చిత్రకళాప్రదర్శనములలో గూడ రామారావు బహుమానములను చిత్రకళాభిజ్ఞుల మన్ననలను బడసెను. వైశ్లీంద్ర స్థానములో మొదటివాడని ఈతని చిత్రములు పత్రికలలోకూడ కొనియాడబడెను.

ఇంతలో నాతనికి మరణము తోసికొని వచ్చినది. ఆంధ్రచిత్రకళాసరస్వతి నిస్పృహావశమున నిలువున నీరై బాష్పవర్షము వర్షించుచున్నది.

(పురవాసి)

3

అద్భుతమయూఖమాలిక నాంధ్రగగన
పీఠి మోహనవర్ణ విచిత్రచిత్ర
ముల లిఖించి ప్రపంచము మోదమందఁ
జేసితింగదె నేఁడుమా శిల్పతరణి!

శిల్పమందలి యాసక్తినేత వశుఁడు
ప్రాణపంచకమును చిత్రపటములందు
ధారవోసితివించె, లేదా?—అపూర్వ
జీవకళ యొప్పులందు నాచిత్రములను!

మధుర వాసంతకాల సమయమునందు
పండుటాకులు రాలుట ప్రకృతిగాని
వానితోపాటు చిగురాకుపాటు గనుట
ప్రకృతి కీనాటిగత్తె నీవక్రగతి!

గాఢతామిస్ర యామినీగర్భమందు
అమలదీప్త్యంశుధృతితోడ నవతరించె
అమృతసుషమా ప్రకాశమునందుమాకు
మధురదృశ్యములను జూపు మహితుఁడేడి?

పర్వసంధినిఁ దవిలి శోభాపమస్త
సంభృతాలోపమున పూర్ణచంద్రుఁ డకట!
గగనమణిరశ్మి మొగ్గలైన కాలమందు
[illegible] రాహువేమనఁగ నమ్మ!!
దుర్దశాన్వస్తి [illegible] దోమ సమయ
[illegible] కాజపుచయుందు

చిత్ర [illegible] కరముగ వెదలినట్టి
మధురవంశల యెంతలో మూయబడెన్
ఆంధ్ర సాహిత్యవృక్షము నల్లుకొనుచు
బయలు వెడలిన సుమవల్లి ప్రసరవముల
దాల్చి లోకమురంజింప [illegible]
గ్రుంపిని చెను మొదలంటు తోటమాలి

(బుద్ధవరపు పట్టాభిరామయ్యగారు)

౨

[ఒక పరిచయము]

దామెర్ల రామారావు 1897వ సంవత్సరమున జన్మించి 1925వ సంవత్సరము ఫిబ్రవరి 6వ తేది రాత్రి స్వర్గస్థుడయ్యెను. ఇంత చిన్నవయస్సులో మృతి నొందినవానికి జీవితచరిత్ర యేముండును? ఆంధ్ర సాహిత్యచరిత్రలో చాలమంది కవుల జీవితములు కాని, వారి జన్మసంవత్సరము కాని మనకు తెలియదు. కాని శాశ్వతకీర్తిని గడించినవారిలో చాలమంది కవులు వృద్ధులైనట్లు మనము గ్రహింపగలము. ఇట్టి యేకాగ్రతైనను పట్టుదలతో పూని కృషిచేయుటను, ఆకృషిఫలితముగ విద్యార్థి స్వీయప్రతిభను వెల్లడించుటకు కొంత వయస్సు కావలయును. దామెర్ల రామారావునకున్న సర్వోత్కృష్ట [illegible] కాదు. కాని అతని నామము ప్రతియాంధ్రుడును, క్రమముగ ప్రతివిద్యార్థిపడగు భారతీయుడును కృతజ్ఞతతో స్మరించును గద నా యభిప్రాయము. ఆకృతిని యొక్క గొప్పతనము గ్రహించుటకు, దానిని సరిగా నొప్పుకొనుటకు నింకను కొన్ని సంవత్సరములు పట్టును. [illegible] రామారావుయొక్క కృషి కాని, అతనియొక్క సేవ కాని మనవారికి చాలమందికింకను బోధపడనేలేదు. రామారావుయొక్క [illegible] గ్రహింప [illegible]

[illegible] కున్న, అనూహ్యమున్న [illegible] యేమి! కాని ఆ గ్రంథకర్తయొక్క గొప్పతనము, అతను చేసిన సేవయు గుర్తించి, సమన్వయించు కాలము రాకపోదు.

నాకు రామారావును గురించి వ్రాయవలసినంత పరిచయము మాత్రమే యున్నది కాని నేనాతనికి స్నేహితులలోని వాడను కాను. అతని జీవితకాలములో యెన్నడును, తన యొక్క కృషిని గురించి కాని, తన యాశయములను గురించి గాని, పడుచున్న కష్టములను గురించికాని, పొందిన ఆశాభంగములను గురించికాని అతను నాతో ప్రసంగించి యుండలేదు. నేనెరిగినంతవరకు తన ఈ విషయములను గురించి సాధారణముగా ప్రసంగించు స్వభావము కలవాడు కాదనియు, ఈ విషయములలో నాతని ఆంతరంగికులు ముగ్గురు, నల్గురికంటె యుండరనియు, వారైనను అతనిని తమ ప్రశ్నలతో వేధించి, లాలించుచుండుటచే అతని యభిప్రాయములు, ఆశయములు వారికి వచ్చుచుండెననియు మాత్రము నేను గ్రహించితి. అందుచే సుమారు రెండు సంవత్సరములనుండి బాగుగ అతనితో పరిచయము కలిగి, అతను రెండవసారిగను, మూడవసారిగను చదువుచున్న కాలేజిలో నేను అతనిని తెలిసికొనుచున్న [illegible] కూడ అతని స్నేహము లభింపలేదు. [illegible] అతని స్వభావము, [illegible]

యున్నారు. అది రామారావుకూడ తెలుసును. కాని ఆతడు తన స్వభావ మెరింగినవాడగుటచే యీమార్గ ప్రాముఖ్యము పోవునని నమ్మకముండెను.

రామారావునందు వీరేశలింగంపంతుల పట్టుదలయున్నది. కొమర్రాజు లక్ష్మణరావు యొక్క సౌజన్యత యున్నది. ఆంధ్రప్రముఖులలో నెవరును చాలమంది కలవడని క్రమమైన, యలవాటులను, నియమితమైన జీవితము నాతడలవాటు పరచుకొని నాడు. ఆతడొక్క నిముషమైనను వ్యర్థపరచు స్వభావము కలవాడుకాడు. తానేదోయొక గొప్ప కృషిని చూపినయున్నట్లు, తన్మూలమున తనదేశము యొక్క ప్రఖ్యాతి వృద్ధిచెంది, తానుకోరకయే తన నామము జగద్విదితమగు రోజులు వచ్చుననియు ఆతని కొకవిధమగు దృఢనమ్మకము నాటియుండెను. ఇట్టి యాశాదృష్టిని విడువలేదు. ఆతనిది అతి సరళస్వభావము. జీవితములోని దినములను కాలం కమముగ నుపయోగించుకొనవలయు ననియు, చిత్ర కళా పండితులు నందరిని స్వయముగ పరిచయము కలుగజేసికొనవలయుననియు నాతనికాసక్తి మెండుగ నుండెను. దీనికై యాతడు చేసిన దేశాటన మొదలగునవి పత్రికలలో ప్రచురితమైనవి. అతడు ప్రతిస్వల్పవిషయ మునందును అతిశ్రద్ధకలవాడు. తానొకనాడు దక్షిణ భారతక్షేత్రమంతటి ప్రబోధదృష్టినిపరిశీలించుచుండు ననియు, అందుమూలమున తనయాకారము, వేసికొను దుస్తులు నడక, దేహారోగ్యము — వీటి యన్నిటియందును అత్యంతశ్రద్ధ కల్గియుండవలయు నని ఆతడు యన్నిం చెప్పువాడు. ఆంధ్ర యువకులలో ప్రతిభావంతు లగు వారిలో కూడ యింతశ్రద్ధకల్గి దీక్షాపరులనై పని చేయువారు వాడు కన్పట్టుటలేదు. రామారావు దేహారోగ్యము కాపాడుకొనుటకై నానా, కస రత్తు కుస్తీ యభ్యసించెడువాడు. ఆతనికి సంగీత ములో మంచి ప్రవేశమున్నది. నృత్యకళయందు, నాటకకళయందు దానిని కాసక్తి మెండు.

సాధారణముగా ఆంధ్ర యువకులలో చాలమంది సభలలో కాలక్షేపముచేసి చాలకాలము వ్యర్థ పుచ్చుట వాడుకయైపోయి యున్నది. రామారావు విషయములో మహారాష్ట్రీ విని చెప్పుచున్నారు. సభలలోనికి గాని, సంఘములలోనికి గాని వచ్చుచుం డుట కతని కలవాటులేదు. చేయుమనొనవచ్చి నాతని పనులను చేసికొనుటకాని, యెట్టైన తన పని నాక్షరము మాని వ్రాయుచుండువాని లెంక్కలు కాని ఆతనికి లేనేలేదు. ఇదియే మహోత్కృష్ట లక్ష ణమని నాయభిప్రాయము. రామారావునకు వ్రాతను, ప్రాస్థితాదము లక్షా లలనొప్పి. ఈతనికున్న యీ గుణమును గురించి పాండిచ్చేరి నాధచటోపాధ్యాయుడు మదరాసులో జరిగిన స్మారకసభలో చాల పొగడి యున్నాడు.

రామారావు చిత్రకళాభ్యాసమునందు తన్నుతా నుండే పోయిన వైష్ణవ సాంప్రదాయపు భక్తునివంటి వాడు. ఆతనికి తనచిత్రకళా మందిరమే స్వర్గము అట్టివాని సహవాసమున ఆతనిస్వగ్రామమొక చిత్రకళా విద్యాలయమైపోయినది. అతని సతీమణి, సోదరీ మణులు, సోదరులు లీలమ్మయం దక్షిణామము నభ్యసించి కృషి చేయుచుండువారు. చిత్రకళయానగాత్రాయింగు మాస్టరీచే యిను యభిప్రాయమును పోగొట్టి యం త్రతి కుటుంబము నారాధించి జీవితము నంతయు దాని కృషి యుండే నిజమైనలోపల యుత్తమమైన యునియు, కవిత్వము, సంగీతము వంటి యుత్తమకళ యనియు ఆంధ్రులకు స్పష్టపరచిన ధీమాన్యుడంతటి వాడే.

దీని కుదాహరణముగా ప్రథమాంధ్ర చిత్ర కళా ప్రదర్శనము రాజమహేంద్రవరములో జరిగిన తరువాత ఆంధ్రపత్రికా ప్రముఖులలోగల్గిన మార్పు లెంచి కన్గొనిన చాలును. కృష్ణాపత్రిక యీప్రదర్శనము తరువాత తన యాకారమునే మార్చివైచినది. భారతి, వాణి, కళ మున్నగు పత్రికలలో కూడ యిప్పుడిప్పుడు చిన్న ఆంధ్రగాసంచికలలో కూడ చిత్తరువులు ప్రకటించుట సామాన్యమైనది. కొంచె మించుమించు రామారావు కృషికి సహాయముగా బెంగుళూరు తరువాత ఆంధ్రజాతియు కళాశాలలో నాను యుండి వాడు కళామందిరమునుండి చిత్రములు వ్రా

మాసములో ప్రకటించుచున్నారు. చిత్రకళాప్రదర్శనము లిప్పుడు సామాన్యము లైనవి. క్రొత్తగ వెలువడుచున్న పుస్తకములలో చిత్రపటములను ప్రకటింపవలయునని కుతూహలము కలిగినది. ఈ యుత్సాహమునకంతకును రామారావు కారణమని చెప్పవచ్చును.

వివిధప్రదర్శనములలో రామారావునకు వచ్చుచుండిన పతకములు, పారితోషికముల వలనను అతని యింటికి చిత్రపటములను చూచి పోవుటకై వచ్చి పోవుచుండిన ప్రముఖుల సంఖ్యను బట్టియు, యితని చిత్రపటములు వెంబ్లీలో గాంచిన ప్రాశస్త్యమునుబట్టియు, ఇతనినిగురించి తరుచు తరుచుగా పత్రికలలో ప్రచురింపబడుచుండిన వృత్తాంతమునుబట్టియు, రామారావెవ్వడు నైన గొప్పచిత్రకారుడే—అని తెలిసికొనుటయే కాని—అతనిని స్వయముగ తెలిసి, అతనియొక్క గొప్పతనమును రాజమహేంద్రవరములో నైనను గ్రహించి యుండిన వారు చాల తక్కువ. కొద్దిగ తెలిసియున్నవారిలో నైనను అతని కృషివిషయమై ఆలోచించినవారు మరియు తక్కువగ నుండిరి. కాని 6వ ఫిబ్రవరి తారీఖు రాత్రి రామారావు మరణించినాడని వార్త 7వ ఫిబ్రవరి తెల్లవారకముందే యూరెల్ల వ్యాపించిన తోడనే విద్యార్థులలో అపరిమితమగు గాఢసంతాపము కల్గినది. ఇట్టి విషయములలో ఎన్నడును మూయబడని ఆర్ట్సు కాలేజి, ట్రెయినింగు కాలేజి యీతని గౌరవార్థము మూయబడినవి. ఇక హైస్కూలులు, గ్రంథాలయములు, యితర సంస్థలమాట చెప్పనక్కరలేదు. రాజమహేంద్రవరము పురపాలక సంఘము తమ సభ నీతని విషాద మరణదుఃఖ సూచకముగ వాయిదావేసిరి. రాజమహేంద్ర విద్యార్థులలో యీతని మరణము దగ్గరబంధువు మరణమువలె చింతింపనివారు లేరు. ఇక నీవార్త తెలిసినతరువాత వారికుటుంబమునకు [illegible]స్థానములో ననేక స్థలములనుండి, ఆంధ్రదేశములో ననేక సంస్థలనుండి తంతివార్తలు, లేఖలు, మున్నగునవి వచ్చుటలో ఆశ్చర్యమేమియున్నది? క్రమక్రమముగా రామారావుయొక్క ప్రాశస్త్యము, అతనుచేసిన కృషియొక్క యోగ్యతయు నలువురకు తెలియవచ్చినది. అతని జీవిత సమయమునందలి ఘట్టములొక్కొక్కటే ప్రకటితము గాబోవును.

27—2—24 తేదిని రాజమహేంద్రవరములోని అన్నిసంస్థల తరఫునను, అన్ని సంఘముల తరఫునను జరిగిన సౌరమహాజనసభ సమావేశకర్తలకు వ్రాయుచు కలకత్తా చిత్రకళాసంఘ కార్యదర్శులగు బి. సి. లాగాకీ యనువారు విషయమై యిట్లు వ్రాసియున్నారు "నేనీనడకే విచారకరమైన రామారావుగారి అకాలమరణవార్తను వినియున్నాను. ఇప్పటి కాలపు చిత్రకారులలో రామారావుగారొకరు. అతనికీర్తి పాశ్చాత్యదేశములకుకూడ వ్యాపించి ప్రతి భారతీయునకును సంతోషమును కల్గించియుండుటచే, అతని మరణము కొక్క మదరాసు రాజధానివారుమాత్రమే కాక భారతీయులెల్లరును విచారపడవలసిన విషయము. ఈయాపద మొక్కటి స్వకుటుంబములోనిదని తెలియున్నది. ఆకస్మికముగ చెవిని పడిన యీ శోకవార్త వినినతరువాత నాకు కల్గిన పరితాపము నేను సరిగా వెల్లడించజాలకున్నాను"

రామారావుగారిని స్వయముగ నెరిగినవారును, కాకినాడలోని ఆంధ్ర చిత్రకళాప్రదర్శనము ప్రారంభింపజేసినవారును నగు డా॥ హెచ్॥ కజిన్సుగారు అడయారునుండి నాటి సభాసమావేశమునకు కిట్లు వ్రాసిరి "రామారావుగారియొక్క అకాలమరణము వలన భారతదేశములో నిర్మాణకళలను వికసింప ప్రయత్నించు యుద్యమముల కెంతనష్టము వాటిల్లినదని నాకు చాల విచారముగ నున్నది. నేనాతని యొకపర్యాయము మాత్రమే కలిసికొనినను, అతనియొక్క సౌజన్యత సన్నింతయు నాకగపడినది. అతనియొక్క యీస్వభావమునుబట్టి అతడొక గొప్ప చిత్రకారుడగునని నమ్ముటయే కాక, అతని సహవాసమాత్రమున సౌందర్యోపాసకులు చాలమంది బయలుదేరి గొప్ప చిత్రకారులగుట • కాతడాధారముగ నుండునని నేనాశించియుంటిని". ఈసభాసమా

తెలుపుటకే వ్రాయుచు కలకత్తాలోని ప్రాగతవమువారి చిత్రకళాశాలాధ్యక్షులగు గంగూలీగారు "నామిత్రుడగు రామారావుగారియొక్క మరణవార్త విని నేనెంతో దుఃఖించితినని మీకు తెలుపజాలను. నాకును, కలకత్తాలోని నాతోడి చిత్రకారులకును రామారావుగారు చిరపరిచయులు. అతనిని అతని చిత్తరువులను స్వయముగ జూచినవారి కాతనియొక్క సరళస్వభావమును, ప్రేమార్హమగు అతని నడవడియు, చిత్రలేఖనములో నాతడు చూపిన స్వాతంత్ర్యమును, పరిపూర్ణమగు అతని పాండిత్యమును యెప్పటికిని జ్ఞప్తియందుండును. చిత్రకళాభిమానులగు భారతీయులందరు ఈతని ఆకస్మికమును, అకాలమునగు మరణమునకు నావలెనే విచారించెదరు. మనస్ఫూర్తిగ అతని గొప్పతనము నొప్పికొని, ఆతడొక గొప్ప చిత్రకారుడుగ తప్పక పరిణమించునని దృఢముగ నమ్మినవారిలో నేనొకడను. కాని జీవితమధ్యమున మనము మరణములో నున్నాము. నైసర్గిక శోకముతో కట్టుబడి యుండుటయే మనము చేయగలిగినపని" అని వ్రాసిరి. ఈసభకు ఆస్ట్రియా దేశమునుండివచ్చి శాంతినికేతనములో పనిచేయుచు, కనబడిన కాకినాడ చిత్రకళాప్రదర్శనమునకు వచ్చి యుండిన స్టెల్లాక్రామిష్ సతీమణి వ్రాసినలేఖ అతి కరుణముగ నున్నది. "రామారావుగారి మరణమువలన ఒక్క ఆంధ్రదేశమే కాక భారతదేశమంతయు ఒక గొప్ప చిత్రకారుని పోగొట్టుకొనినది. అతనియొక్క పరిపూర్ణ వికసితమగు ప్రజ్ఞావైభవమును చూచుభాగ్యము మనకు లభించకపోయినను ఇప్పటి వరకాతడు లిఖించిన చిత్తరువులుకూడ కాలప్రవాహమున కతిపరీక్షకు నిలువగలవు. పెద్దరేఖల మీద సంకల్పముచేయుటలోను, అట్లు చేసినసంకల్పములను చిత్తరువులుగ గొప్పవ్రాయుటలోను రామారావునకున్నశక్తి యిప్పుడు సాధారణముగా నున్నట్టిదు. సాధారణముగా పాఠశాలలో గరపబడు పద్ధతులను కాని, లేనిచో దురభిమానపూరితపు [illegible] [illegible] కాని రామారావు [illegible]

లేదు. బొంబాయిలో పాశ్చాత్య సాంప్రదాయములను ననుసరించి యీతడు తర్ఫీదు కాబడినను, ఆతడొక పద్ధతికి దాసుడు గాక స్వతంత్రముగా తానొక క్రొత్తపద్ధతి నవలంబించెను. తన చిత్తరువులలో సుకుమారతను, అంగసౌష్ఠవమును సమ్మేళనము జేయుటకై యతడు చాల కష్టించినాడు. అతడు వ్రాసిన బహుసంఖ్యాకములగు ఆలేఖ్యములను నేనతని యనుమతిని చూచు నదృష్టము కల్గినప్పుడు, ఆంధ్రదేశములో నాకతి యుత్సాహమును కల్పనచేసిన పురాతన దేవాలయములయందలి విగ్రహములను సృష్టించిన ప్రాచీన భారత శిల్పులతో రామారావు సమానుడని గ్రహించితిని......అతని విగ్రహములో పురుషులు స్త్రీలు కూడ చాల గంభీరాకారములుకలిగి, తేజమును గ్రమ్ముచుండును. దాస్యములో నుండి విడివడ నభిలషించుచున్న యుగములో యిటువంటి అపర్యాప్త ప్రాయమగు నాయకులను సృజించిన శౌర్యశక్తి రామారావునకు చెందియున్నది. ఆతడొక గొప్ప దూత. అతనియెడల జూపవలసిన కృతజ్ఞతను భారతదేశము చూపి, అతనిపని కొనసాగించునని నేను నమ్ముచున్నాను"

ఈపయి లేఖలలోని భాగములనుబట్టి యిరువది యేడేండ్ల ప్రాయముననే అస్తమించిన యీ యువకు డెంత ప్రతిభాశాలియో, అతని యస్తమయమువలన దేశమున కెంతనష్టము కల్గినదో కొంచెము బోధపడుచున్నది. రామారావుయొక్క జీవితము దేశములోని అన్ని భాగములలోను, అన్ని పత్రికలలో ప్రచురింపబడినది. బొంబాయిలో, మదరాసులో, బందరులో కళాభిలాషు లితని గుణసంకీర్తనము జేసియున్నారు. ఆంధ్రు లితనికృషి వ్యర్థము కాకుండునట్లు కాపాడి యెట్లు సాగింతు రెవరో చూడవలసి యున్నది.

లేతవయస్సునకే యింత ప్రతిభను వెల్లడించిన యీ యాంధ్రప్రముఖు డింకను జీవించి యుండిన యెడల, నాతని కృషి ప్రవృద్ధమై సార్థకమై [illegible] రామారావునందు [illegible]

పలసిన లక్షణము లన్నియు నున్నవి. మనలో పెద్దల మనుకొనువారిలో కూడ చాలమంది కీతని జీవితము ఆదర్శముగా నున్నది. జీవిత మంత స్వల్పకాలమనియు, చేయవలసిన కృషి మిక్కుటమనియు, ఆసక్తితోను చేసిన యెడల కృతార్థత లభించక మానదనియు, ప్రతిభ ప్రాయము నందు మెప్పించుటకై ప్రాకులాడుటకంటె స్వీయాపకర్షను వెల్లడించుటకై యత్నించుట యుక్తమ యానుభవైకకరమనియు రామారావు యొక్క జీవితమును బట్టి మనము నేర్చుకొనవచ్చును. అద్దినముల పేరిట మహాపురుషారాధన కలవాటుపడిన భారతీయుల కీ యువకుని యాదర్శనమును రాబోవు ఆంధ్ర యువకులకు స్ఫూర్తి తెచ్చుటకు తగిన రీతిని కృషి సల్పెదరుగాక! లేనిచో సాంప్రదాయకములను పద్ధతులతోను, తీర్మానములతోను, యుత్తరములతోను తృప్తిజెందినయెడల ఆంధ్రులు వట్టి కుహానాడంబర ప్రియులనిపించుకొనక మానరు. రామారావు పేర గానుపలన గల్గిన హృదయావేదన నిరర్థకములగు యుపన్యాసములతో తగ్గిపోదు. అతడు పూనిన కృషికి శాశ్వతముగు పునాదులువైచి కార్యరంగమునకు దిగుటయే యీ ఆవేదనను పోగొట్టుకొనుటకు తగిన మార్గము. అట్లొనర్చుటకు తగిన సహాయసంపద ఆంధ్రప్రముఖులను సర్వేశ్వరుడిచ్చునటుల సందియము లేదు.

౨

[ఆరవిల్లి నరసింహాచార్యులుగారు]

(సారస్వతి సమాజము)

ఉ. అనుపమ భాగ్య భోగ్యముల ఆంధ్రమహావని సౌఖ్యమందుటల్
గనుగొని సంస్తుతింప మది గాంక్షయొనర్చెదు ఆంధ్రజాతికిన్
పనిపడి ఆంధ్రదేశపు టభాగ్యములం గణియించి క్రుక్కగా
వనజభవా! విధించితి కృపారహితాత్మక! దీనరక్షకా!

మ. పరదేశంబులు మేలుకొంచును యశోభాగ్యమ్ము లందంగ ని
ద్దురతో నుండిన మాతృదేశమును తోడ్తో లేపి తత్సార్యతన్
బోరయున్ సాయము చేయుబిడ్డల నిటుల్ పోకార్చగా నేల వ
త్సరముల్ నాలుగు నింపనీయవు విధాతా! ఆర్తనాదప్రియా!

చిత్రకార స్మృతి

[మద్దిపట్ల వేంకటరమణయ్యగారు]

ఉ. జీవకళం దవర్చి గతిచేష్టలు
ప్రేక్షకులం బొనర్చి
ప్రాపణి ప్రాయప్రభక్ష, వినయాన్విత
వర్తనమున్, మనోజ్ఞ రే
ఖానిపుణత్వ, విద్యయును గట్టెడి
దైవము [illegible]! నిం

ప్రోవగ నేగదారిం బరిపూర్ణపు
టాయువు నొసంగి యక్కటా!

సీ. సిద్ధాంతరాగోదయోద్ధ లేఖ్యమునా డె
కలిగె గీర్తిసతిపై వలపునీకుం
గృష్ణలీలలను చిత్రించినప్పుడె కోర
దీనితొ [illegible] గాంచగ [illegible]

అలసు మాతంగాకార మను చిత్రమున్ గాంచి
తైసేయఁగంటి తర్కిఁబరిధరము
తైగా యూరాలోచనా క్రమపటములోఁ
బొనరుంచి తామెరు బొమ్మవుఁచి

తే. గీ. దృశ్యరాయకోపమును నేఁడు తెలుఁగఁ జేసి
రూఢమరీతి లేక యిరువురు నింకమీఁద
జేకతనువుతో విహరింప జేగినారె? -
దానొనెలకంక కలశాబ్ధి ధవళకీర్తి

మ. బలభిద్భవ్య పభాంతరస్థిత
సప్తప్రాసంబుఁ దాఁటెం గుకో
హాలహో, నిర్జరకామినీ పురుష
పేషాలోకనాసక్తియో,
విలసద్దివ్య తరంగిణిం గమంగోనం
బేగాసో, కొంపోయె ని
న్నలనాకానకుఁ గాక నీకపుడె
నూఱబ్దంబులుఁ నిండెనే?

తే. గీ. ఇరువదెన్మిదేఁడుల కిన్నయీయాంధ్రవంద
గడనచేసి తాచంద్రార్క ఘనయశమ్ము
ధన్యుఁడవు రామరాయ! తద్ధర్మపత్ని
యొట్టులోతమ నాలోండ్లుయిక్కట్లఁబడునొ?

వ. ప్రతిమ లిఖించువిద్దియను
ప్రాచ్యప్రతీచి కళాద్వయంబు కుం
జరముఖఁ గూర్చి నూత్నరుగు
శైలిస్పృశించ యాంధ్రవీయనిన్
మరి సెడి పొట్టఁ బెట్టుకొని
మానుమనకాదిక; మెట్టిలీవు శే
వనంతితమైనవెత్తి ధరతాంబరుఁ
దీసెను రామరాయఁడా!

క. కాలంబు సేయఁగను నీ
వాలంబము వాసి విన్నతము చిత్రకళా
రోలి బబకుర యూనాం
ప్రేలం; బహుళప్రదగ్ధ ధృతబహుమానా!

ఉ. ప్రవిమలమైనభావమును ప్రస్ఫుట
రేఖలు, వంది, మంగళో
త్సవమును జెక్కి మందిరపు గోడలు
పటంబులు ప్రేక్షకోత్కరో
త్సవమొనరింపజేకద ప్రవీణ
పంక్తుల నింక రామరా
యా! [illegible]కారులకు
నాకులపాటుఁ నిన్నవోవుటన్

తే. గీ. చిరము [illegible]తంత్రైవ చిత్రములని
చిత్రధర్మంబు సిద్ధించి చివర రామ
రాయ! భావాపటు ప్రేక్ష[illegible]
[illegible]! [illegible] యుడిరొ?

చ. సకల [illegible]
[illegible]
కలిపిన [illegible]
[illegible]
కలిపిననిఁ, దివంబనిపి
సంతతమున్ దను రాజమంద్రి వా
సులు స్మరియించఁ జేసికొని
శోణవ్యగ్రము రామరాయఁడా!

ఉ. ఊటకలంబు వెంబడిన
యోరాడుసి రాయటు జాలువాఱు క
న్నీటిని గోటమీటుమను
నేఁడురచింతుఁ ద్వదీయమర్మ్యతిన్
బాడెను పద్యముల్ మాదియున్
మొనమొన్నవె నీదు కీర్తిపుణ్
నీటును గూర్చి ప్రాసిరా కయ్యనేఁ
విధి సేతున రామరాయఁడా!

జాబులు వ్రాయు పక్రణాలు

(౧౦ వ సంచికానుబంధము)

[జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు]

౨

జోగివారి పత్రణ

స్వస్తి సమస్తజగదధిక శోభిత ప్రభావుండగు నారాయణ నాభికమలోద్భవ చతుర్ముఖ బ్రహ్మోద్భవ సంజాత వశిష్ఠ ఋషిగోత్ర పవిత్ర [illegible] నయన కల్యాణ గోత్రీయ [illegible] గాయత్రీ మంత్రజపతపహోమ [illegible] అనుష్ఠాన నిరతులైన । గర్భాధాన పుంసవన సీమంత జాతకర్మ నామకరణ అన్నప్రాశన చౌళోపనయన మహానామ్ని ప్రాజాపత్య ఆగ్నేయ సౌమ్య వైశ్వదేవ గోదాన స్నాతక వివాహ వైశ్వదేవాది కర్మలు గల షోడశకర్మములు కలవారలైన ఋగ్వేద యజుర్వేద సామవేదాథర్వణ వేదంబులు పఠించువారలైన, కృతయుగమందు, గోపాల, కృషి, వాణిజ్యాది వైశ్యధర్మంబులచేత ధనమార్జించి, అనంతధనికులు, యజ్ఞాలుచేయుచు [illegible] లాభ ధరించి, నైషధ నగరవాసులైన వైశ్య గోత్ర పవిత్రులయిన [illegible] వంశవారలైన, త్రేతా యుగంబున అన్నదానాది యాగంబులు అతి ఖ్యాతిగా చేసి విష్ణుబ్రహ్మలచేత, అర్థద్రావిడ, ధర్మద్రావిడ బిరుదులు గొని । గోపాల కృషి వాణిజ్యంబులు వైశ్యధర్మంబులు గనుక । మిథిలాపురంబునందు నాగటిచాలునన్నగా జనకునితో బుట్టిన జానకీ దేవికి, సీతాభినామధేయంబుచేసి, ఆసీతాదేవికి ఆనాడిచ్చి, శ్రీరామచంద్రులకు వివాహంబు చేసి, ఆసీతాదేవికి పుట్టింటివారై, మునివరులున్న గనుక నారాయణ ప్రసాదంబున, శేషగిరి మాణిక్యంబు దెచ్చి, ఆమాణిక్యంబు శ్రీరామచంద్రుల సింహాసనంబునకు సమర్పించి, ఆ సింహాసనంబున శ్రీరామచంద్రుల నుంచిరి, అగ్రసింహాసనంబున గూర్చుండి, అయోధ్యాపట్టణంబునకు శ్రేష్ఠ పట్టా స్వామియై, అర్థద్రావిడ, ధర్మద్రావిడ, యజ్ఞాది నయుడు నారాయణ దర్శిసింహాసనాధీశ్వరులైన విష్ణువర్ధనగోత్ర పవిత్రులైన, ధర్మపాలుని వంశమువారలును, ద్వాపరయుగంబున గర్గసాందీప పురోహితులచేత నుపనయనంబు చేయించి వేదశాస్త్రాలు చదివించు గోపాలకృష్ణ బలభద్రులకు తండ్రియై మధురానగరం వారైన, నందగోప వంశంవారలైన, కలియుగంబున అయోధ్యాని భోజంబుకొరకు కుమారుని సమర్పించి అయోధ్యయునితో ఐక్యమై కైలాస నగరంవారై అథర్వణ ఋషిగోత్రపవిత్రులైన విరి [illegible] వారలైన, [illegible] ఋషిగోత్ర పవిత్ర, [illegible] ప్రసాదకులయిన, గోదాన సువర్ణదాన కన్యాదాన వరరత్నదాన విద్యాదాన తిలపర్వతదాన శయ్యాదాన శాద్యదాన గజాశ్వదాన ఛత్రదాన రథదాన ధాన్యదాన సకల శోభనపుర దానానేక పరిపూర్ణంబైన గృహదానంబులు, షోడశ మహాదానంబులు మొదలగు మహాదాన నిరతులయిన, అయోధ్యానగర మధురానగర మాయానగర కాశీ కా నగర, అవంతికానగర ద్వారవతీనగరంబు లనియెడు సప్తముక్తి పట్టణప్రసిద్ధులయిన, వారణాసీ తీరంబున కనక కుంభంబుల ఋషిప్రతిష్ఠలు చేసినవారలైన, తమ కులస్వామియైన, నగరేశ్వరస్వామి దేవస్థానంబునకు నవరత్న కవాటంబులు సమర్పించినవారలైన తిరువేంకటనాథస్వాములకు పసిడి భేరీలు సమర్పించిన వారలయిన, కృతత్రేతాద్వాపర కలియుగాదివంశ గర్గ [illegible] పాలవంశోద్భవులయిన అష్టదిక్పట్టణాలంకారులయిన సంగీత దానకర్తలయిన అభిమాన పురుషులయిన నిత్యాన్నదాన వినోదులయిన, విరోధి మస్త గజ కంఠీరవులయిన, నాగరచక్రవర్తి పెన్నుగొండ లయిన, స్వసమయ స్థాపకులయిన, పరసమయ ఛేదకులయిన, తంత్రస్వతంత్రులయిన, దేవబ్రాహ్మణ

భూజా విధేయులయిన, మహా మ్మను సమానధీమ లయిన, శ్రీమాకా నగరేశ్వర దేవర దివ్య శ్రీపాద పద్మారాధకులయిన సహస్ర ఋషిగోత్ర పవిత్రు లయిన మాధవవారి సంఘములయిన పెనుగొండ రాయ సింహాసన సహస్ర ఋషిగోత్రవంశ విస్తారకులయిన వెలుదుర్తి అయోధ్యానగరంవారికి తథా విధ గుణ సంపన్నులయిన మీతో బుట్టువు లయిన మునిమడుగు అయోధ్యానగరంవారు స్వస్నేహాం ప్రియపూర్వకంబున పుష్పఫలయుక్త వినయార్ఘములు క్షేమము యీ నిధానము శుభం, మీ సంతోషాతి శయములను వేళ వేళలకు వ్రాయించి పంపవలెను. తరువాత......

(ఇందలి వైరిత్యము యధాస్యంబులుగా గన్పట్టెడిని)

౬

వేరివారి వర్తకుల మాటీనొక విధము

శ్రీమ ద్యజనయాజ నాధ్యయ నాధ్యాపన దాన ప్రతిగ్రహషట్కర్మ నిరతులయిన శ్రీవత్స గోత్ర ఆపస్తంబ సూత్ర యజుశ్శాఖాధ్యాయులైన, భార్గవులైన సాందీపాన్వయులైన శ్రీ క్షేమవా నీశ్వర ప్రసాద లబ్ధవితా వల్లభులయిన, సకల శాస్త్రవ్యాఖ్యాన ప్రఖ్యాత వైఖరీయ ధురంధరు లయిన, సకల విద్వజ్జనశేగీయ మాన నిరవద్య విద్యు లైన, విద్యావినోద భాగ్యనులైన, శ్రీభవానీశంకర చరణారవింద సేవాధురీణులయిన, సహస్ర ఋషి గోత్రాలవారికి కులపురోహిత గురువులయిన. పావన భక్తివారికి మా ప్రియశిష్యులయిన వానపోర్తి ముఖ్యులైన వృత్తరాదిదిగధీశ్వరులున్ను, దక్షిణ సాహు మాణిక్యసింహాసనాధీశ్వరులయిన, శ్రీవత్స నగరేశ్వరదేవర దివ్య శ్రీపాద పద్మారాధకు లయిన వృత్తగదేశ దిశోత్పన్ను లయిన వాణిజ్య కులమార్గ పరమ కల్యాణులయిన అభయద్రావిడ ధర్మప్రావిడ యున్నడి గముడ నారాయణ గంగసాందీప పురో హిత సప్తక్షేత్ర సంప్రదాయ నిర్వాహక రాజ్యానుష్ఠాన నిరతు లయిన గర్భాధానాది కర్మప్రవీణులయిన, కుబేర వంశ సద్భవులయిన. ధర్మపాలక వంశ పావనులయిన, చతుర్దశ భువనాధీశ్వర దేవతోపాసక గరుడ ధ్వ జాంకులున్ను, తిరుకచ్చినంబి విస్తారకులున్ను, శిరి యాలు సెట్టివంశ వర్ధనులయిన కామాక్షి లక్ష్మిజనకు లయిన శేష శిరోమాణిక్య భూషణులయిన నవరత్న పరీక్షాధికారులయిన కావేరీ తీర నిలయ కావేరీ వల్లభు లయిన అయోధ్యాది సప్తపురవరాధీశ్వరు లయిన గోపాలకృషి వాణిజ్యాధికారులున్ను, సమస్త జగదనేక కోటిబ్రహ్మాండనాయక నారాయణ నాభి కమలోద్భవ చతుర్ముఖ బ్రహ్మోద్భవసంజాత మౌద్గల్య కౌండిన్య ఆత్రి భరద్వాజ వనంకల కోశేంద్ర కుబేర కామకేంద్ర దేవేంద్ర వుపేంద్ర మహేంద్ర భాంద్రేం ద్ర సత్యగుప్త విశ్వగుప్త ధర్మగుప్త శ్రీకుండల వికుం డలధర్మపాలకాది సహస్ర ఋషిగోత్రస్థులయిన ముని మడుగునగరంవారికి, తథా విధవినుదాంకితులయిన గా గ్లదిన్ని అయోధ్యాపురానగరం వారుస్వస్నేహం... క్షేమలాభము—వినయార్ఘములు—

శతావధాన పద్యములు

[పండిత పెనుమెచ్చ సత్యనారాయణరాజుగారు]

(౨వ సంచికానుబంధము)

చిత్రకార్తె—కుక్క

శా. చిత్రింపందగు కార్తెలోపమగులన్ జిత్తంబు చింపాందగా
జిత్తంబొందుము బొందుమక్ చకితగా మామామమక్ దోషలన్,
సత్త్వా లైలబడి దార్ఢ్యమున్ ముదమునన్ శ్వానంబు లందున్ దిగన్
గ్రొత్తల్ గాదిది దివ్య! చిత్తకుజనై గోటానుగోట్లా జనుల్

ఆంధ్ర వాఙ్మయము

ప్రథమ భాగము

[వల్లూరి సూర్యనారాయణశాస్త్రిగారు]

(గతసంచిక తరువాయి)

ఇక్ష్వాకు యొక్క సమయమున వ్రాఁత దీని నుండి యేర్పడినదని మనమెల్లరు నొప్పుకొనవలెనని నిలుచి పోటునే పరాధీనమైయున్నట్లు తెలియుచున్నది. గావున వాఙ్మయికీ [illegible] దీని యుత్పత్తి లిపి యున్న పుట్టిన దని చెప్పఁబడియున్నది. ఆ శాక్య లిపిని గూర్చియైన చరిత్ర వేదాది గ్రంథములు గాన వచ్చుచున్నవి. వేదములకాలమునుండి[1] పాణిన్యాది శాస్త్రకర్తలకుఁ బూర్వకాలమున గీర్వాణభాష కేర్పడిన లిపి [illegible] తెలియు నాధారములు లేవు గాని యది బ్రాహ్మీలిపియని చెప్పవచ్చును. బ్రాహ్మీశబ్దము సరస్వతీదేవియందును జనకునందును గూఢముగలదే [illegible] సరస్వతి యను దేవవాణికి (సంస్కృతమునకు) నేర్పడినట్టి లిపికి దానిపేరనే బ్రాహ్మీలిపియని [illegible] కరణము గావించికొందురు. అదిగాక లలిత విస్తరమున వక్కాణింపఁబడిన బ్రాహ్మీయనుటకు సంధియును లేదు. [illegible] సాధనములుగొన్ని దానికిఁ గలుగుటంచేత దానినే మనవారు మూర్ధలిపి యని వ్యవహరించుచున్నారు. ఇప్పుడు సంస్కృతభాషకు వినియోగింపఁబడు దేవనాగరలిపియొక్క ప్రాచీన రూపమంతయు సరిగా నా బ్రాహ్మీలిపియందే కనబడుచున్నది. సంస్కృత జన్యములయిన ప్రాకృత భాషల లిపులకెల్ల నా బ్రాహ్మీలిపియే తల్లి. అదియే కాలక్రమమున దేశభేదమున [illegible] మార్పులఁ జెందుచు వివిధరూపములను బహువిధ నామములను ధరించినట్లుగాఁ బ్రాచీనశాసన పరంపరయే మనకు సాక్ష్యమిచ్చుచున్నది. [illegible] ప్రాకృతభాషలకుఁ గ్రీస్తు [illegible] [illegible] నాఁటి ప్రాకృత లిపికిని [illegible] నాఁటి దానికిని విశేషభేదము పొడసూపుటచేత మన మాయా భాగములలోఁ గనఁగొనఁగలము. కావున సకల భాషా లిపులకుం బోలె మన దేశలిపికిని నదియే మూలమని గ్రహింతము. ఈ సంబంధమున నెల్ల సాక్ష్యములు [illegible] మన యాంధ్రసంస్కృతములకు నాఁటి నుండి [illegible] మని లిపి [illegible] [illegible] వచ్చుచున్నవి. [illegible] [illegible] తో పూర్వ పూర్వకాలమునుండి వచ్చుచున్న యా[2] బ్రాహ్మీలిపియే మాతృక యగుచున్నట్లు తెలియుచున్నది. [illegible] [illegible] [illegible]

---

1 లిపి యనుట గలదిక్కా? దీనినుండి లేఖాలేఖన లేఖకశబ్దములు పుట్టినవి. [illegible] వ్రాయుట యని ధాత్వర్థము. ఇక్లిలిప ఉపదేశే, అను ధాతువు నుండి లిపి లిపికరాది శబ్దములు పుట్టినవి. [illegible], [illegible] [illegible] లెంపి నీ ధాతువుచేఁ జెప్పఁబడును. పాణిని అష్టా. 3—2—21 సూత్రములో, లిపి లిబి శబ్దములను దానిం జెప్పిన పై ధాతువుల యర్థమందే వక్కాణించెను. కాత్యాయనుఁడు 4—1—49 ఇంద్ర వరుణ సూత్ర సందర్భమున 'యవనాల్లిప్యాం' అను వార్తికము వ్రాసెను. దీని వలన వచ్చిన యవనానీశబ్దమునకు యవనులు వ్రాఁత యర్థము. వీరి కతి ప్రాచీనుఁడైన [illegible] యనువాఁడు చెప్పినట్టి '[illegible]' యని చెప్పఁబడినట్లు తెలియుచున్నది. [illegible] వారి సంస్కృతభాషాలిపి యప్పుడుండెనని [illegible] [illegible] కూడ నుండెనని తెలియుచున్నది, వారి యాలిపినే మనము బ్రాహ్మీ యని వ్యవహరించుచున్నాము.

2 [illegible] దీని భేదములను గూర్చి యాంధ్రవిజ్ఞాన సర్వస్వము ప్రథమసంపుటమునఁ జెప్పఁబడినది [illegible] [illegible] [illegible] [illegible] కూడ నచట కలవు.

ర్చఁబడలేన నీ దేశ్యలిపికిఁ బ్రధానమాతృక యయిన దని యిప్పటికి నిశ్చయింతము.

ఇంతకు జేసిన ప్రసంగమున వేదవేదాంగముల కాలదే యార్యులకొక లిపిగలదనియు నదియే క్రమముగ మార్పుచెందుచువచ్చినదనెల్ల నార్యభాషల లిపులకును మాతృకమై యనమిప్పుడు కల్పించిన బ్రాహ్మీలిపి యను పేరఁ బరఁగినదనియు నదియే ప్రధానముగా మన దేశ్యలిపికిఁ గూడ మూలమగుననియుఁ దెలిపితిమి. కాని యది యెప్పుడుపుట్టినదో తెలియరాదు. అందులకేవి యాధారము లున్నవో చూతము.

మనకింతవరకు దొరకిన లిఖిత ప్రమాణము లలో నాంధ్రభాషాలిపికి శ్రీకారముగా నుదహరింపఁదగినది గొబ్బూరు శాసన మొకటి కనఁబడుచున్నది. క్రీ. శ. 990—940 నడుమఁ జెక్కఁబడిన యీ శిలాశాసనము ప్రాచీన దేశ్యలిపి యొక్కటియే కాక పూర్వకవిత్వమురూపమును గూడఁ దెల్పుచు మనకు మహోపకారము గావించుచున్నది. దీనింబట్టి పద్యకవిత్వమునకు నీ భాష కంతకంత కాలము మున్నగా లిపి యేర్పడియుండునో యూహించినగాని తెలియఁగలదు. పూర్వ చాళుక్యరాజులనాటి యీశాసనములోని 'గ. స. వ. మ. న. శ' యను నక్షరములు క్రీ. శ. నాల్గవ శతాబ్దిలోనిదగు వేంగిలిపిలోని యక్షరములతో సరిగాఁ బోలియున్నవి[1]. వేంగిలిపిలోని యివిగాక 'అ. య. హ. ణ. ద' మొదలగు మరికొన్ని యక్షరములును ప్రాచీన దేవనాగరలిపిలోని వానిని బోలియున్నవి. ఏదో యినుమంత భేదములు నాల్గైదు వర్ణములు దక్కఁ దక్కిన యా దేవనాగర లిపిలోని వర్ణములన్నియు మౌర్య బ్రాహ్మీలిపిలోనివే యని యీ క్రింద చేర్చఁబడిన పటము 2 వలనఁ దెలియుచున్నది. అందువలన మన యీ శాసనములోని కొన్ని యక్షరములు పూర్వపూర్వ లిపులలోని ప్రాచీన యక్షరములఁ బోలియున్నంతమాత్రమున మన దేశ్యలిపి ప్రాచీనమయిన దని చెప్పుట యుక్తియుక్తము గాదు. గావున నిందలి భాషనుబట్టి కొంత యాలోచింతము.

ఈ శాసనములోని తెలుఁగు పట్టి తత్కాల పలుకుబడి పద్యరూపమున నున్నది. ఇందుఁ గనవచ్చుచున్న మూఁడు పద్యములపాదములు అక్షర ఛందస్సున నిబద్ధమయినవి. ఇందు మాత్రము మీఁదఁ దద్భవదేశ్యపదములకన్నఁ దత్సమములే యాధిక్యముగా నున్నవి. వాక్యప్రత్యయములైన యాగదలి నాల్గవపద్యమిందు వహించఁబడుచున్నది. చూడుడు.

జనులచేఁ బ్రోలునుండి బెజవాడ జాత్రకు వచ్చి
త్రినయనుఁ డెండుపోటు మెచ్చి కలితీయి యున్నలవ
యానపుండు సేకొనియుండుఁ బ్రత్యక్షమైయున్నవిద్యుఁ
గనిమల్లఁ డెత్తించెగుడి యమరత్వమును గాత్రికే యాశకు,

మాతృకలో నీపద్యమునఁ గానవచ్చు విశేషములలో ఉగ్గే, మల్లన్నా, ఇన్ను మొదలగు కొన్ని పదములలోఁ గుణార్థకములకుఁ బరసవర్ణమవుచున్నయేమోమాత్ర మయినది. తెలుఁగులో 'ఋ' కారము లేకపోవుటచే 'ఎత్తించె' అనునో మున్నగు 'ఋ' కారాదేశము గాలేదని చెప్పుటకు పోవుచున్నను మనకేమున్నకు శబ్దములలోఁ గూర్పఁ బెడుదురు ఋకారాదేశము గనఁబడకపోవుటచే నప్పటియందును ద్వైవిధ్య నిర్ణయము గాదనియు సార్వత్రికము గాదనియుఁ దెలియుచున్నది. ఎట్లయిన నిది సంస్కృతసంధి ననుసరించిన దనుట తప్పదు. గాని తక్కిన శ్రీయామునాచార్యుల రూపనిష్పత్తికిని సంధులకును సంస్కృత వ్యాకరణముతో నిసుమంతయు సంబంధము లేదనుట విదితమే. మరియు తిప్పు ధాతువు నన్నయాదుల నాఁటికే రేఫాంతమై కనఁబడుచుండ నప్పుడు తకట శేషాంతముగా నున్నది. యాత్రాశబ్దభవమైన జాతరసగము మొదటి రూపమపుడు జాత్ర గా నున్నది. ఇట్లే నన్నయాదుల నాటి వ్యాకరణమర్యాదకుఁ గూడఁ గొంత భిన్నమగుచున్న వైపద్యాంతమ సంస్కృతవ్యాకరణము ననుసరింపక యెట్లు పోవుచున్నదో ఛందస్సునకుఁ గూడ నట్టి భిన్నముగ నున్నది. అక్షర ఛందస్సు తెలుఁగు దేశకవితకుఁ బుట్టినది గాని సంస్కృతమునుండి వచ్చినది గాదు. ఈ ఛందస్సుఁ బుట్టిన విధానపజాతులలో వైవిధ్యము మధ్యాక్కర జాతియై యున్నది. యతివిధానమున నిది గూడ నన్నయనాఁటి మధ్యాక్కరతో భేదించుచున్నది.

1 చూ. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక మూఁడవ సంపుటము సంచిక—

2 విజ్ఞానసర్వస్వములోని లిపుల పటము.

భాస్కర శతకము

[ఆంద్ర శేషగిరిరావుగారు]

(సారస్వతసమాజము)

అక్షరాస్యులైన ఆంధ్రులలో నీశతక మెఱుంగనివా రుండరు. ఇది మారద వెంకయ్య యను ప్రాచీన కవిచే విరచితము. కవియంతగా ప్రసిద్ధుడు కాకున్నను పద్యములు మనోహర భావ సంకలితములై ధారావేగము కలవియై వినువారి వీనులకు విందొనర్చుచుండును. సుమతీశతకము తరువాత జనసామాన్యములో నింతవ్యాప్తి నొందిన శతక మాంధ్రభాషలో మఱియొకటి లేదనుట సత్యదూరము కాదు. లౌకిక పౌరాణిక గాథోదాహరణ సమన్వితమై నీతులకు గాణాచి యనదగిన యీశతకము జనసామాన్యముచే విశేష సమ్మానమును బొందుచున్నది.

భాస్కరశతకమును గూర్చి పెక్కు గాథ లాంధ్రలోకమున విశేషవ్యాప్తి యందున్నవి. దీనిని వ్రాసిన కవు లిద్దఱనియు, వారన్నదమ్ము లనియుం గొందఱీ క్రింది కథను జెప్పుచున్నారు:—

"ఒక బ్రాహ్మణున కిద్దఱు కొడుకులు. వారి చిన్నతనమున నే తండ్రి పంచత్వమొందెను. వారిలో జ్యేష్ఠుడు శ్రద్ధతో విద్యాబుద్ధులు నేర్చుకొని కవి యయ్యె. చిన్నవాడు విద్యాబుద్ధులు నేరక వలుగాకి వలె దిరుగాడుచుండెను. పెద్దవాడొక నాడు తమ్మునితో నీవు విద్యావంతుడవైన గాని యింటను గాలు బెట్టకు మని శాసించెను. చిన్నవాడంత దైవారాధకాస్త్రముల యొక్క యనదగిన [illegible] వలన సమస్త విద్యాపారంగతుడై, పండితుడై, కవియై, యన్నగారింటి కరుదెంచెను. జ్యేష్ఠుడు చిన్నవానిని కవిత్వమున బాగుగా బరీక్షించి ఛందోబద్ధముగా బ్రశ్నోత్తర పూర్వక సంభాషణ వారు గావించుకొనిరి. అదియే భాస్కరశతకమయ్యెను. చిన్నవాడు సూర్యోపాసనచేసినవాడగుటచే భాస్కరా యని ప్రతిపద్యాంతమున సంబోధించుచు వచ్చెను. కావున దీనికి భాస్కరశతక మను నామము కలిగెను"— ఈకథ నిక్కమని నమ్ముటకాధారము లేవియుం గానరావు.

కొందఱు మఱియొక కథను జెప్పుచున్నారు:— "తానార్జించిన సొత్తును గొమారు లిరువురకు నొసగి బ్రాహ్మణు డొకడు మృతినొందెను. సొత్తును బంచికొనుటలో నన్నదమ్ములు వివాదపడిరి. భాస్కరుడను రాజునొద్దకు బరిష్కారార్థము వెళ్ళిరి. కవిత్వమందు మిక్కిలిగా బ్రీతికల యారాజు వారలం దిలకించి 'మీరు కవిత్వము చెప్పగలరా?' యని ప్రశ్నించెను. 'చెప్పగలుగుదు' మని వారు బదులిడిరి. అంతట రాజు 'మీరు చెఱియొక గ్రంథము రచించి తీసికొని వచ్చినచో దగవు బరిష్కరించెద' ననెను. 'మాకంత దీక్ష లేదు. గావున మే మిరువురము నొక్క శతకము వ్రాసెద' మని వచించిరి. రాజు నందులకు నొప్పుకొనగా ఈశతకము రచించిరి. పూర్వార్ధమును పెద్దవాడును, ఉత్తరార్ధమును జిన్నవాడును అతుకుగా జెప్పిరి. 'భాస్కరా!' యని రాజుని సంబోధించుటచే దీనికి భాస్కరశతక మను నామము ఘటిల్లినది. రాజును వారి కవిత్వ పటుత్వమునకు సంతసించి, తీర్పు జెప్పి, విశేష ధనమొసంగి, గారవించి, వారలం బంపెను." ఈకథ సహేతుకము విశ్వసింపదగినది కాదు. భాస్కరశతకమామూలాగ్రముగా, జదివినచో నొక్క కవియే దీనిని రచించెనని తెల్లమగును. శైలి పరికింప నాదినుండి అంతము వరకు నొక్కవిధముగానే యున్నది.

ఈ కవి సూర్యోపాసకుడగుట చేతనే భాస్కర శతకమున కీనామము కలిగినది. "సద్గుణ మూర్తి భాస్కరా!" యని మొదటి పద్యములో నుంటచే భాస్కరుని గుణభావములోగని [illegible] తెల్లము. మఱియు, శతకాంతమున,—

ఉ. ఇంచుక చేర్పు చాలక వి
హీనతఁ జెందిన నాకవిత్వము
న్నించుము వహించి నీకతన
నీటుగ; సల్లనఁ దోఁచఁబోవు మెల్లన్
మంచి వివేకి వాని చెర
మాలున నుండి ప్రశస్త రీతి సా
ధించిన నాపవే? జనుల
డెందము నింపవె? శ్రీకి భాస్కరా!

అని చెప్పికొన్నాఁడు, కావున సూర్యుని సంబోధించుట వలననే దీనికి భాస్కరశతక మను నామము కలిగిన దనుటయే సముచితము, సమంజసమ్ము, సరళ మని నే నభిప్రాయ పడుచున్నాను. కవి చరిత్రమును గూర్చిన కేవలకల్పనా కథల నవలఁ ద్రోచినచో కవి నివాసము, కాలము ఒక్కింత విచారింతము.

నివాసము

కవి నామము మారద వెంకయ్య యని తొలుతనే వ్రాసియుంటిని కదా! నివాసము ఇదమిత్థమని వచించుటకు వీలులేదు. కాని, కవి నివాస మిట్టి దని సందేహించుటకు గ్రంథమున రెండాధారములు కలవు.-

ఉ. అంగన నమ్మరాదు తన
యంతికుఁ డైన మహాబలాఢ్యునే
భంగుల కల్లలాడి తల
పం దలపెట్టు నెట్లు [illegible] సా
రంగధరుం బదంబులుం క
రంబులు కొంపోవఁ జేసె ముత్తు చి
త్రాంగి యనేకమాయ నుడి
వ రాని దురంతపు పన్ని భాస్కరా!

అని సారంగధరుని చరిత్రము ప్రస్తావించుట చేతను,

ఉ. క్రూర మహాత్ముఁడౌ పలుకు
గొల్ల వసించిన మంచివారికిన్
వారి గుణంబె పట్టి బదు
వర్తన వారలు మానఁడి జల్లా [illegible]
దారలు గౌతమీ ముఖము
పావని బంబుధిఁ జేరి సంతసే
ష్టారము గాదె మొదలి
కట్టిన లన్నియు మీరె భాస్కరా!

గౌతమీ ముఖమహోదధు లనుట చేతను, కవి గోదావరి మండలములోని వాఁడని సందేహించుటకు వీల మున్నది.

కాలము

కవి నివాసము వలెనే, కవి కాలము సహితము ఊహాల వలననే నిర్ణయింప వలసి యున్నది. దీనికిని రెం డాధారములు కనఁబడుచున్నవి.

ఉ. ఊరక సజ్జనుం డొదిఁగి
యుండిన నైనను దుర్జనుండు ని
ష్కారణ మోర్వఁ జాలక వ
కారము చేయుగ, టూను పెల్లవెన్
చీరలు నూరుటంకములు
చేసిడి నైనను పెట్టియుండఁగాఁ
జేరి చినంగి పోఁగొఱుకు
చిమ్మట కేమి ఫలంబు భాస్కరా!

టంకములు పూర్వకాల మందలి నాణెములు. శ్రీనాథుని కాలమందీ నాణెములు వాడుకలో నున్నవి. శ్రీనాథుఁడు.—

సీ. దీనారటంకాల దీర్థ మాడించితి
దక్షిణాధీశు ముత్యాలశాల
అనియును, చెప్పెను గావున—
సీ. గీ. బొడ్డుపల్లెను గొడ్డేటి మోసపోతి
వెల్లు చెల్లింతుఁ టంకంబు లేకయున్న

అనియుఁ జెప్పియున్నాఁడు. టంకములు నాణెములుగా నుపయోగించిన కాల మందీ కవి యుండెననుటకుఁ బై ఉత్పలమాలా వృత్తమే నిదర్శనము. కావున ఇతర మైన నిదర్శనములు దొరకు దనుక కవి పదునారవ శతాబ్దమునకుఁ జెందిన ప్రాచీన కవి యని మనము నమ్మవచ్చును.

[illegible]

ఉ. పండితులైనవారు దిగు
వం దగనుండఁగ నల్పుఁడొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన సు
ధప్రకరంబుల కేమి యొగ్గగున్
కొండొకకోఁతి చెట్టుకొన
కొమ్మల నుండఁగఁ గ్రింద గండభే
రుండ మదేభ సింహనికు
రంబము లుండవె? చేరి భాస్కరా!

అను పద్యమును తెనాలి రామలింగయ్య భట్టుమూర్తిని జూచి కొలఁది నూన్నలతోఁ బలికె నందురు.—

ఉ. పండితులైనవారలు స
భాస్థలి నుండఁగ నల్పుఁ డొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన బు
ధప్రకరంబుల కెందు లోపమే?
కొండొకకోఁతి చెట్టుకొన
కొమ్మున నెక్కినఁ గ్రిందనుత్తమో
ద్దండ మహోగ్ర సింహములు
దాసిమి నుండవె? కృష్ణశాస్త్రిప్రభో!

సత్యమైనను గాకున్నను ఈకథ చాలకాలమునుండి మన దేశములో నమ్రుతముగాఁ జెప్పఁబడుచుండెడి నవుట నిర్వివాదాంశము. కాని, ఈకథ కవి ప్రాశస్త్యమును సూచించుచున్నది. [illegible] కేవలము సందేహ జనితములు గాని నిర్ణయించి నిర్ణయించి మొదలగు సంగతులు గావు. ఊహాసంగతులకు వీనికి ప్రాధాన్యమీరాదని వేఁడికోలు. ఇంతకంటె సంగతులు బాగుగాఁ దెలిసినవారు కవి జీవిత విశేషములు పత్రికాముఖమునఁ దెలియఁజేసి నహో భాషాపోషక మగును.

—:0:—

రూపకసర్వస్వము

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రిగారు]

2 [మహాభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రిగారు]

(గతసంచికానుబంధము)

కొంతకాలము క్రిందట జయంత జయపాలము అను నాటకము నొకదానిని చదువుట తటస్థించినది. మరి కొంత కాలమున కది యొక నాటకసమాజికులచే ప్రదర్శింపఁ బడఁగఁ జూచుటయును నాకు దటస్థమైనది. ఆనాటకమును యిరువురు కవులు ప్రత్యేక ప్రత్యేకముగ రచించియుండిరి. ఈ నాటకవృత్తమును సంక్షేపముగా దెలిపెద.

జయపాలుఁ డను రాజసుతుఁడును, జయంతుఁడను మంత్రిసుతుఁడును నత్యంతమిత్రులు. వారొకనాఁడు [illegible] రాజపుత్రుఁడు భార్య [illegible] ను పురికొల్పినది. రాజోద్యానమునకేగి తన పాటలచే నృపనందనుని మెప్పించి మంత్రిపుత్రుని సైగచేసి దగ్గరఁ బిల్చి వల్లెగంజలో బియ్యపుగింజ యని చెవిలో గుసగుసలాడి తన త్రోవను బోయెను. రాకొమరుఁడు మిత్రుని బిల్చి యా వెలయాలు నీతో నాడిన యేకాంతసంభాషణ మేమని యడుగ నతఁ డేమియు లేదు. వల్లెగంజలో బియ్యపుగింజ యని ప్రత్యుత్తర మీయఁగా నతఁడు తనకు నిజము తెలుపక దాఁచుచున్నాఁడని భ్రమించి యతనిపై కోపించి దురాగ్రహముతో దేశాంతరగతుఁడై యొక్క వారింటు కేగెను. మంత్రిసుతుఁడును ప్రచ్ఛన్నముగ నతని వెంబడించి జని [illegible] నాటిరేయి జయపాలుని భార్య [illegible] నిద్రించు

మున్నెక రహస్యమార్గమున తా వలచిన మేదరివాని కడ కేగి, వాఁడామె యాలస్యముగ వచ్చిన దని దుర్భాషలాడి కొట్టినను నన్నింటికి నోర్చి వానితో సల్లాపాది సౌఖ్యములు గాంచి యుండ సుచరిత్రుఁ యాలస్యము గాకుండ తన భర్త కీ పనిలో [illegible] యని వాగ్దానము చేసి వాని కత్తిని గొని నిగూఢమార్గంబున నిజగృహంబున కేగ జయంతుఁడును నామె యడుగుజాడలను నామె గది యందు ప్రవేశించి యామె దేహము గాంచుచున్న [illegible] గాంచుచు నొక మూల యొదిగి యుండెను. ఆప్రియసతి నిజహస్తగతమగు మేదరికత్తితో భర్త శిరఃకృంతనము గావించు నెడ నాతఁడు కనుల విచ్చి చూచి సమీపమున నిలిచి యామెను వారింప యత్నించు నిజమిత్రుని గాంచి యాతఁడే తన్ను ఖండించిన వాడని భావించుచు మృతిజెందెను. గాకన్నె యా సతి సాహసముతో నీ వింతపురుషుఁడే తన భర్తను జంపెనని పెద్దపెట్టున నేడ్చుచు కూకలిడ రాజును పరివారమును మేల్కాంచి యతని కారాబద్ధుని గావించిరి. జయంతుఁడు బందెనుండి యామె చర్యలను—సాహసమును దలంచుకొని తనలో మాటలాడుకొనుచుండుట నాకాంత సోదరుడు విని కారాబద్ధుని పైకి రావించి సమాచారమంతయు నతని వలన నెఱిఁగియున్నను దాని యదార్థ్యమును శోధింపఁగోరెను. మఱునాటి రాత్రి నిగూఢమార్గము కడ నా రాజపుత్రుఁడును జయంతుఁడును ప్రచ్ఛన్నవృత్తిని దాగియుండ నామె పోవునప్పు డామె వెంటనే మేదరి యుండు తావున కేగి వానితో నామె తన భర్తను జంపిన విధమును—యవటివింత మానిస్తై యా దురాగతమును మోపి తనపై నేరము ననుమానింపకుండ జాగ్రత పడుటయు మొదలగు తన చర్యల నతి వినోదముగ దెల్పుచుండుటయు వారలిరువురు కన్నులార గాంచి నిజసోదరి నామేదరి వధార్హమగ ఖండించి రనియు. నంత జయంతుఁ డా రాజపుత్త్రిని ప్రార్థించి తన మిత్రుని యస్థుల గొని వాని మాటు [illegible] యాపురి విడిచి తన యత్తవారూరున కేగి యట తన భార్య వృత్తాంతము గని పెట్టినంది తాను నిదురించుచున్నట్లు నటించుచుండెను. భర్త నిదురించుచున్నాఁ డనుకొని యాతని భార్య పూజాద్రవ్యములు గొని యొంటరిగ [illegible] బయలుదేరను [illegible] కాళికాలయమునకు నేగి [illegible] పూజించి వేసుకొనుటయు నామెను దేవి ప్రసన్నయై మెచ్చి యామెతో మాటలాడి యామెకొక యంగుళీయకము నొసంగుటయు గాంచి యామె పాతివ్రత్యమునకై మనంబున సంతసించుచు యామె గృహాభిముఖ యగుట గాంచి యామెకంటె ముందుగ నిలు సేరి యెప్పటియట్ల శయ్యాగతుఁడై నిదురించుచున్నట్లభినయించుచుండెను. మొకటి తాను నిదురించక పూర్వము భార్యను తన మాటను మీరినదని యతఁడు మందలించెను. ఆమె కాళికాభవనముమండి రా వేగమే యామాటలో భర్త యేమిదాచి యుంచెనో మాడగోరి మాట విప్ప నందలి శల్యముల కామె చేతనున్న యంగుళీయక స్పర్శము తగిలి జయపాలుఁడు మరల బ్రతుకుట గాంచి మంచముపై నిదురించుచున్న జయంతుని గాంచి యాతఁడే తన్ను బరిమార్చినను భావమున తన చేతనున్న కత్తితో నతని కంఠమును తెగనరికెను. అంత నా ప్రతివ్రత రాజపుత్రిని దూరి కాళీప్రసాదమగు యంగుళీయకస్పర్శమున నతని పునరుజ్జీవితుని గావించెను. ఇట్లు మిత్రులిరువురు తమ తమ గాథలను తెల్పుకొనిన పిదప తమ పొరబాటునకు పశ్చాత్తప్తులై యాపతివ్రతా శిరోమణి రక్షప్రాణదాత యని యామెను గొనియాడి యిరువురును తమ పురంబున కేగి సుఖముగ కాలము బుచ్చిరి. అందలి ప్రధానకథాంశ మిది. ఇంక దాని రచనా విశేషమును పరిశీలింతము. ప్రప్రథమమున భోగము మేళము—వేశ్యవలని మోసము—పిమ్మట రాజపుత్రిక మేదరివానితో సరససల్లాప వినోదము—పిమ్మట నిజభర్తృకంఠఖండనోద్యమము—మున్నగు విషయములు పద్య—గద—గద్యములతో మిగుల సుందరముగ వర్ణింపబడినవి. [illegible]

కవనము జనసభ్యమును నగు వృత్తి మింకొకటి యుం డునా? ఇట్టి నాటకకర్తల గాంచుటచే దేశీయ ప్రజా జనము గలుగునా? ఇట్టి నాటకముల జూచుటవలన యువకహృదయములు చంచలములై దుర్మార్గము నవలంబించుటకును--దుర్నీతిని గ్రహించుటకును సను వైన సంశయముండునా? ఇదియే గాక యిట్టి యు సభ్యాంశములు యితివృత్తములు గల నాటకములు పెక్కు లున్నవి. వానిని గర్హించుట నాయుద్దేశ ము కాదు. నాటక రచేతలు తమ నాటకములయందు మొదటినుండి చివర వరకు నీతిదాయకములగు ప్రఖ్యాతవృత్తములనే గొని రచనగావించిన లోకోప కారములుగ నుండునుగదా! అట్టి వృత్తములు వేవే లున్నవి. వానిని విడిచి దుర్నీతిజనకములను నసభ్య ములను వస్తువులను గొననేల? యని నాటకరచేత ల వినయపూర్వకముగ వేడుకొనుచున్నాను.

మఱియు చరిత్రాత్మకములగు నాంధ్రనాటకము లతి స్వల్పసంఖ్యగలవిగ బయలు వెడలి యున్నవి. అందు రసపుత్ర విజయము, మహారాష్ట్ర విజయము, రస పుత్ర తేజఃపుంజము బొబ్బిలి నాటకము మొదలగునవి ముఖ్యములు. మరియు వేదము వెంకటరాయశాస్త్రులు వారు రచియించిన ప్రతాపరుద్రీయనాటకమునందలి పాత్రౌచిత్యసంభావనము లెంతయు శ్లాఘాపాత్ర ములుగ నున్నవి." గురుజాడ అప్పారావు పంతులు గారు విరచించిన కన్యాశుల్క నామక వచన నాటక ము చరిత్రాత్మకము గాకున్నను పాత్రౌచితి చక్కగ పోషింపఁబడి యున్నది. చరిత్రాత్మక నాటక రచేత లలో కొందర కారణముచేతనో విజయరామరాజు గారి విషయమున చరిత్రమునకును సత్యమునకును విరుద్ధములగు విషయముల గల్పించి యాపాత్రము నెక్కు యౌచిత్యమును జెరిపిరి. రంగారావుగారి సోదరులకు వెంగళరావుగారికి బొబ్బిలియుద్ధము జరిగిన కాలమున నీదేశమున నే లేనట్లును రేకపల్లె కొండల లోనికి పారిపోయినట్లును చరిత్రము దెలుపుచున్నది.

ఉపసంహారము

సైనిషముగ నాటకస్వరూప నిరూపణము న్నూ, వివిధదేశస్థుల నాట్యముల నాటక కావ్య రూపమునకు గల ప్రాధాన్యమును, ముఖ్యముగ భారతదేశపు నాటకచరిత్రను, దక్షాత్మకముగ నవ్య దేశనాటక చరిత్రంశమును గూర్చి వ్రాసి, మన దేశనాటక ములను గూర్చి పాశ్చాత్యవిమర్శకులకు గల యభి ప్రాయ సమగ్రము గావించి నాటకాభివృద్ధికి నుపకారక ములను అపకారకములను నాటకప్రయోజనములను సూచించి, ముఖ్యముగ మన యాంధ్ర నాటక చరిత్రను, దాని ప్రస్తుత స్థితిగతులను, వలయు సంస్కారము లను మా యథాశక్తిగ విన్నవించియున్నారము

ఇంగ్లీషు రాని మన విద్వజ్జనులకు దీనివల్ల క్రొత్తసంగతులు తెల్లమగునని మా యాశయము. ఇంగ్లీషువచ్చిన పండితశిఖామణులకు దీనియందలి మా స్వాభిప్రాయములను గురించియు పాశ్చాత్యాభిప్రా యముల గూర్చియు, మన పూర్వలాక్షణికాభిప్రా యముల గూర్చియు, యుక్తరీతిని విమర్శగావింప యత్నమునకు ప్రేరేపణ కలుగునని యూహించు చున్నాము.

బహు వ్యాపకత్వముచేతను, వ్యవధి లేమి చేతను యీవ్యాసమందు పెక్కు లోపము లుండును. వాటిని గమనింపక సుగుణములున్న వాటిని గ్రహించి మమ్ము సారగ్రాహిణులగు యీసభాస్తారులు అను గ్రహించెదరుగాక యని కోరుచు విరమించుచున్నాము.

కీ. శే. దామెర్ల రామారావుగారు

[అనుముల వేంకటశేషకవిగారు]

సీ. ఆంధ్రపుత్రునకు జయంబు వలసిన
కోట వాగ్విస్మృతి చాటవలసి
చిత్రకారుని మతికేయు దాలేచిన
చేతః సమస్మృతి స్మృతిసేయవలసి

విశ్వసమ్మతు కళా విభకంబు గనఁజూడ
కనుల నిర్మాటుకొని గార్చవలసి
సోదరు సత్కార ... ...
గనుదురు హితులు దుఃఖపడవలసి

వలచుచును నొక్కచోఁగూడి వసతినొత్తి
సరసమాడుచు కాలంబు జరుపుచుండి
బంధుమిత్రులు నిన్నడ బాయవలసె
నకట! దాపెల్ల రామరాయాగ్రగణ్య!

ఉ. ఈనయమంతె యుంతకును
చింతయుఁ గీర్తి గడించిమించి నా
హ్యా! పరకీయమన్న రవి
పశ్చిమఁ జేరమగంటఁ జేసినా
డీవొక కొంతకాలమిట
నిట్టులె యుండినసేమి చెప్ప నీ
భూవలయంబు నంతయును
బూనవె నీ యశచేత మిత్రమా!

ఉ. ఎచ్చటనున్న; పత్రికల
నెక్కడఁజూచిన; నెప్పురంబునం
దిచ్చటయుం గనుంగొనిన
నెనిధపన్మృతి చాల ఘోరమై
యిచ్చటివారలే కనుల
నశ్రులు రాల్పఁగఁ జేయుచుండె హా!
యిచ్చోట నుండ నేమనుచు
నేగితి స్వర్గముకి రామరాయమణీ!

ఉ. భారతముల్ మొదల్ తెలుఁగు
బాసకుఁ జెప్పిన నన్నపార్య ధీ
సారుడు మూఁడుపర్వములు
చక్క ముగింపకయున్నె సన్సు; న
శ్లేషహీనమౌ మూడుయున
"నెగ్జిబిమన్ను" ముగింపకే దివిన్
సేరఁగ రాజమహేంద్రపురి
చేసినపాపమదేమి సోదరా!

** ** **

గీ. ఆంగ్లదేశకవిత్వంపు టలుసుమిగ్గఁ
దొడిగినప్పుడె హా! "కీట్సు" గ్రుంపఁబడియె;
నాంధ్రచిత్ర కళానుమంబులు రె యిప్పు
మసలె-నాంగ్లాంధ్రసామాప్యమహిమ యేమొ?

భాషవ్యుత్పత్తి, వృద్ధి

[కళ్ళా వెంకటరావుగారు ఎం. ఏ. ఎల్. టి.]

(గతసంచిక యనుబంధము)

సంజ్ఞలు సంపూర్ణముగా భావప్రకటనను చేయజాలవు. కేవలము సంజ్ఞలసహాయముచేత మనము కొన్న యర్థముంతయు చెప్పుట కష్టము. ఇది చూడుడు. ఒక చిన్నపిల్ల యేడ్చుచువచ్చి యేదో యొక యపాయము తటస్థించినట్లు ముఖచర్యచే భయమును కనపర్చును. కాని అపాయకారణ మేమో చెప్పుటకు సహజమైన సంజ్ఞ లేదు. పిల్లి బరికెనా, కుక్క మొరిగెనా, ఆవు పొడిచెనా? వీని పేర్లు పిల్లకు తెలియవు. వీనియరపులను మాత్రము వినియున్నది. కాన ఆయా జంతువులను వానివాని యరపులచే సూచించును. బాధను చేతితో చూపించుచు భయమును ముఖవికారముతో సూచించుచు దీనిని కలుగజేసిన కారణమును జంతువు అరపును అనుకరించుచు సూచించును. 'మియావ్' అన్న పిల్లి, 'బౌ, బౌ' యన్న కుక్క, 'అంబా' యన్న యావు. మనుష్యుడును భాషాప్రారంభమున తనచుట్టునున్న ప్రకృతిని ఇదే ప్రకార మనుకరించెను. మొదట ఈజిప్టుదేశమునకు పిల్లిని తీసికొనివెళ్లినప్పుడు దానిపేరు 'మియావ్' అని పెట్టిరి. చైనాలో యింకను పిల్లికి అదియే పేరు ఒకానొక దేశములో యిప్పటికిని కుక్కకు 'బౌవా' యనియే పేరు. మొదట ఇనపగొడ్డలిని అదిచేయు శబ్దమునుబట్టి 'టిక్ టిక్' అని పిలిచెడివారు. దీనికే ప్రకృతి శబ్దానుకరణ మని (Onomatopocia) మనము వాడవచ్చును. మొట్టమొదట భాషాప్రారంభమున కిదియొక పెద్ద కారణ మని చెప్పవచ్చును. కొందరు శాస్త్రజ్ఞులు ప్రస్తుతము వాడుకలో నున్న మాటలన్నియు అదే కారణమున వ్యుత్పత్తి అయినవని రూపించుటకు ప్రయత్నించిరి. కాని అన్నిమాటల విషయమునను అది సిద్ధించదు. ఈ కారణమునకు సంబంధించిన మాటలు కొంచెము ప్రస్తుతము వాడుకలో నున్నను చాల వరకు మాట లకు వ్యుత్పత్తి కారణమైన ధాతువులను పరిశీలించిన చో యిదే కారణముగా కనబడను. క్రియాధాతువు లలో యిది యెక్కువగా కనబడును. 'చామ్ చామ్' అన్నంతినుట కొన్ని దేశములలో వాడుకలోనున్నది. తినునప్పుడు చప్పరించునప్పుడు చేయు శబ్దమునుంచి పుట్టినది. మన భాషలో కొట్టుట మొదలయిన ధాతువులు ఈప్రకారమే వాడబడి యుండును. అనేక విధముల భావను వృద్ధిపరచి క్రొత్తమాటలను రూపములను సృష్టిచేసి వాడుచున్న నాగరికులకు అంత ముఖ్యకారణముగా పొడగట్టక పోయినను, పిల్లలకు, పిల్లలతో సమానమైన మొదటిమనుష్యులు, ఇంకను అనాగరిక స్థితిలో నున్న మనుష్యులు మొదలయిన వారికి భాషావ్యుత్పత్తికి ఈ అనుకరణము చాల సహాయకారిగా నుండును. అందరును ఒక శబ్దమును ఒకేరీతిగా అనుకరించ నక్కరలేదు. కాన చెప్పిన దానిని ఎదుటివాడు గ్రహించునట్లు కొంత మార్పుతో నైనను పలికినచాలును. ఒకదెబ్బను తెలుపుటలో అనేక విధముల చెప్పవచ్చును. 'కట్', 'ఫట్' 'ఢప్' 'దబ్' మొదలయినవి కొంత భేదముతో నున్నను ఒకశబ్దమునకే అనుకరణములు. దీనిని బట్టి చూడగా 'దెబ్బ' 'కొట్టు' ఒక కారణమునచే వ్యుత్పత్తి అయి యుండును. 'కాకి' 'కోవిల' మొదలయిన పేర్లు ఈరీతివే. కాన బాగుగా అన్నిమాటల వ్యుత్పత్తిని పరిశీలించినచో భాషా ప్రారంభమునకు ప్రకృతిశబ్దానుకరణ మొక పెద్ద కారణముగా కనబడును.

ఈ పై చెప్పిన రెండువిధములు గాక మొదటిరోజులలో భావములను తెలుపుట కింకొక సహాయమార్గ ముండెను. ఇది హాశ్చర్యార్థకమైన అరపులు (Interjectionalcries) ఇదికూడ కేవలస్వభావజనితములే. బాధ, ఆనందము, కోపము మొదలయినవి కలిగినప్పుడు ముఖవికారము అందరకును ఒకేరీతిగా ఎట్లుండునో అదే ప్రకారము అరపు

భావములలో చేయు శబ్దము కూడ అందరిలోను ఒకే రీతిగా నుండును. ఇవి హఠాత్తుగా మనలో కలుగు సహజమైన మనోభావములను తెలియజేయును. వస్తువుల విషయమైన కృత్రిమభావములను తెలియజేయజాలకపోయినను వీనినుంచి పుట్టిన కొన్ని ధాతువులు భాషలో చేరి అనేకమైన మాటలకు కారణమగుచున్నది. బాగుగా నాలోచించిన యెడల జంతువుల అరపు లెట్టివో మనుష్యునకు యీ అరపులు నట్టివే. మొదటిమనుష్యుడు పై జంతువుల అరపులనే గాక తన అరపులను కూడ ననుకరించి శబ్దములను కలుగజేసి కొన్ని మాటలను కల్పించెను. ఈయరపులను ఆధారముగ జేసికొని కొన్ని శబ్దముల మాటలను వాడుకలోనికి తెచ్చెను. ఈపై చెప్పిన మూడువిధముల చేతను దేనితో నొక దానిని అనుకరించుచు ఇప్పటి కాలపు చిన్నపిల్లలవలెనే మొదటికాలపు మనుష్యుడు భాషను వాడుకలోనికి తెచ్చినట్లు కనబడును. ఈపై కారణముల చేత కలిగిన మాటలతో సంజ్ఞలు సహాయముగా జేసికొని మొదటిమనుష్యుడు భాషను కల్పించి వ్యవహరించుచుండెను. ముఖచర్య చేతగాని హాస్యార్థకమైనఅరపుచేతగాని బాధలు తెలుపుటకు కత్తిని చేతితో చూపించిన 'కత్తితో కొట్టెను' అని యర్థమును సూచించుచు క్రమేపిని కొన్ని మాటలను కూర్చెను. మొదటి మనుష్యునకు పూర్తిగా భావములను తెలుపు ఈమాటలే వాక్యములు.

ఈసహజ కారణములు అవగా స్వరభేదమును కలుగజేయుశక్తి, ఆశక్తిని యుద్రేకించుటకు తన చుట్టునున్న ప్రకృతి సహాయము మనుష్యుని యందు మాటలాడుశక్తిని పుట్టించెను. మనుష్యుడు అనుకరణముచే భాషావ్యుత్పత్తిని కలుగజేసెను. నేర్చినక్రొత్త సంగతిని అభ్యాసమున గాని స్థిరపడదు. ఇట్టి యభ్యాసమును చేసి నేర్చిన దానిని నిలుపవలెను. చిన్నపిల్లలు మాటలాడ నేర్చునప్పుడు క్రొత్తగ నేర్చిన ప్రతి సంగతిని ఆనందముతో మరల మరల యుచ్చరింతు రని చూచించితిమి. అటులనే మొదటిమనుష్యుడును స్వార్థపరుడై తనను జంతువుల కన్న వేరుగాను అధికుని గాను చేసిన ఈశక్తిని ఆనందముతో పరిశ్రమ జేసెను. ఇట్టి యానందము అందరకును అనుభవసిద్ధమే క్రొత్తగ ఇంగ్లీషును నేర్చుచున్న చిన్నవాడు తప్పో ఒప్పో ఆభాషనే మాటలాడుటయందు మన కుత్సాహ మెక్కువగా నుండెను. నేర్చిన దానిని స్థిరపరచే వరకును ఈ యుత్సాహ మందరిలోను సహజమే. మొదటి మానవుడు కూడ ఇట్టి యుత్సాహముతోనే తాను సృష్టించినభాషను అభ్యసించి స్థిరపరచుకొనెను.

ఇంతవరకు భాషావ్యుత్పత్తి నిగూర్చి ప్రసంగించితిమి. ఇటు పైని ఆభాష వృద్ధిపొందుటకు అనుకూలమైన విషయములను కొంచెము చూతము, సంగీతమును ఆనందము కొరకభ్యసించి జీవనాధారముగా నుపయోగించు యవసరమెట్లు కలుగునో అట్లే మనుష్యునకును మాటలను తన చర్య సరిగా నడుపుటకై యుపయోగించు యవసరము కలిగెను. ఈ యవసరమే భాష బాగుగా వృద్ధి పొందుటకు ముఖ్యకారణము. అనుకరణము భాష ప్రారంభమునకు, ఆనందము భాష నిలచుటకు ఎట్లు కారణములో అవసరము అటులనే భాష వృద్ధికికారణము. మాటలాడుశక్తి యున్న చాలదు. ఆశక్తిని వినియోగించుటకు తగినంత యవకాశము అవసరము కలుగవలెను. నిర్జన ప్రదేశములో ఒక్కడు నివసించిన మాటలాడవలసిన జరుగుట కలుగదు. చిరకాలము ఒంటరిగా అరణ్యవాసము జేసి స్వభాషను మరచిన వారి కథలను విని యున్నాము. మాటలాడు వాడుక చిరకాలము తప్పిన క్రమముగా భాష నశించును. లేదా వృద్ధి లేక నిలిచియుండును. కాని సాధారణ మనుష్యునకు ప్రతిదినము మాటలాడవలసిన జరుగుట విశేషము. తాను ఒక్కడును జీవించలేడు. మనుష్యుడు సంఘములో పెరుగు జంతువు. సంఘములో నున్న ప్రతి మనుష్యునకును తన కోరికల నెరవేర్చుకొనుటకై మాటలాడవలెను. తన కేవి కావలసినను అడిగిన గాని లేకూరదు. భాష యనగా భావ

ప్రకటన సాధన మని తెలిసినది. మన భావములు మన చుట్టు నున్న వారికి తెలియవలెను. ప్రకటన చేయుటకు భావములు గాని, తెలుపుదు చేయుటకు కోరికలు గాని లేనివానికి భాష జరుగుదు లేదు, అట్టి వాడు మనుష్యుడు కాడు. ఒక మూగ జంతువు. మనుష్యుడు స్వభావము చేత భాషావిషయమున నట్టి వాడు కాడని తెలుపుటకు వాఙ్నిర్మాణమే సాక్షి. మనుష్యశబ్ద వ్యుత్పత్తి కూడ దీనిని బలపరచుచున్నది. 'మన్' ధాతువునకు ఆలోచించుట యని యర్థము. అట్లు యాలోచింపగలవాడే మనుష్యుడు. ఈ ఆలోచన కేవలము తనకొరకే కాదు. దానిని ఇతరులకు తెలియచేయవలెను. తన కోరికలను సాధించుకొనుటకు గాని తనకు తెలిసినదానిని ఇతరులకు తెలియచేసి వారి బుద్ధిని వికసింపజేయుటకు గాని భాష యుపయోగము. ఈ కారణములచేత మనుష్యునియందున్న ఈవిశేషశక్తి వానిని సంఘజీవిగా జేయుచున్నది. మనుష్యుడు భాషావిషయమున సంఘము నభిలషించు జంతువు. భాషయును సంఘమును అన్యోన్యపోషణములు. భాష లేనిచో సంఘము లేదు. సంఘములేనిచో భాషలేదు. బాగుగా మాటలాడువాడు సంప్రాప్తమైనచో వానిచుట్టు పదిమంది జేరుదురు. పదిమంది కూడియున్నచోట నిశ్శబ్దము రదు. కావున భాషయు సంఘమును అన్యోన్యసంవర్ధకములు.

మన ప్రస్తుతాంశమును గూర్చి తెలియవలసినది సంఘము భాషనువృద్ధిచేయునని. సంఘము కొరకే భాష సృష్టింపబడినది. ఆసంఘమే దానిని వృద్ధిపరచి సంరక్షించుచున్నది. సంఘము పెరిగి దానిలోని కోరికలు, జ్ఞానము, నాగరికత హెచ్చిన కొలది భాషకూడ తదనుగుణముగనే హెచ్చుచున్నది. భావములు లేకున్న భాష లేదు. భాషలేకున్న భావ ప్రకటనము లేదు. గాన భావోద్రేక కారణములే భాషోద్రేక కారణములు. వస్తుసంచయము; వాని ననుసరించిన భావములును పెరుగుచున్నకొలది భాషయు పెరుగుచుండును. క్రొత్తవస్తువులకు క్రొత్త పేర్లు కావలెను. వానిననుసరించిన క్రొత్తభావములకు క్రొత్తమాటలు కావలెను. సందర్భానుసారముగ క్రొత్తమాటలను కల్పించుచుందుము. సంఘము చిరకాలముండినచో దాని జ్ఞానసముదాయము, నాగరికత కాలక్రమముగా హెచ్చును. ఇది యంతయు భాషలో ప్రతిఫలించుచుండును. కావుననే భాషలు వాడుకలో ఎంతయెక్కువకాలముండునో అంత యెక్కువగా వృద్ధిబొందును, భాష మొదట చాలా తక్కువ. క్రమేపిని అసలు మాటనుంచి తద్భవములు తత్సమములు, సమాసములు వేనవేలు బయలుదేరును, ఒకేమాటకు కాలక్రమమున నానార్థములు కలుగును. దీనియాధారము నిఘంటువును పరిశీలించినచో స్పష్టము మొదటికాలపు నిఘంటువులలో (అనగా అట్టి నిఘంటువులున్న ఆంగ్లేయము మొదలయిన భాషలలో) మాటలు చాలా తక్కువ. ఇప్పటి నిఘంటువులలో చాలా యెక్కువ. ఈరెండింటికిని వ్యత్యాసమును పరిశీలించినచో భాషవృద్ధి తేటపడును. ఇదియంతయు భాషకు సంఘసంబంధమైన వృద్ధియే. ఇప్పటికిని సంఘములయందు కొన్ని స్థలములలో భాష విపులత్వము కూడ లేకయుండుటను గాంచుచున్నాము. కొంచెమే మాటలును కొంచెమే భావములును గల కొన్ని యనాగరిక సంఘములింకను గలవు. వారికి పొడవు అను భావము వస్తుసంబంధము లేనిది తెలియదు. ఎవగా పొడవు కాళ్లు పొడవు చెట్టు అని చెప్పినగాని తెలియదు. గుండ్రని యను భావము బంతి, చంద్రుడు మొదలయిన గుండ్రని పదార్థములతో గూర్చి చెప్పిన గాని తెలియదు. నిన్న, రేపు అను జ్ఞానముకూడ మన చిన్నపిల్లలలో వలెనే వారికి లేదు. లెక్కపెట్టుట తెలియదు. అంకెలు లేవు. రెండుమూడుకన్న ఎక్కువలెక్క తెలియదు. కొంత సాగాకుకు రెండుదంపు పూసలు. దానికి రెండిటిలను నాలుగు పూసలన్న గ్రహించలేరు. లేనికది వేరు వేరు ప్రత్యేకించి పెట్టవలసినదే. వారికి వస్తువు ననుసరించిన గుణజ్ఞానమే గాని వస్తువునుంచి విభజించిన గుణజ్ఞానము లేదు. పొడవు, గుండ్రని, తెలుపు. [illegible]

లయిన గుణములకు తగిన మాటలు లేవు. ఇదియుం తయు భాష సరిగ పెరగలేదని సూచించుచున్నది. ఒకభాషయొక్క విపులత్వము దానిలోనున్న వస్తువులకుగాక గుణములు మొదలయినవానిని తెలుపు మాటలను బట్టి గ్రహింపవలెను. సంఘబలము చాల నిచో భాష పైచెప్పిన చొప్పున లోపభూయిష్టమై యుండును. దీనిని బట్టి సాధారణముగ సంఘవృద్ధి భాషాభివృద్ధికి కారణమని తెలియుచున్నది.

భాషకు క్రొత్తభావములతో క్రొత్తమాటలు కలుగును. చిన్నపిల్లలు దాము నేర్చిన మాటలను ఆయా వస్తువులకేకాక వానిబోలిన ఇతరవస్తువులకు కూడ నుపయోగింతురని చూచితిమి. క్రొత్తవస్తువులను తెలుపుటకు మనముకూడ ఈవిధము నుపయోగింతుము. ఏదయిన సంగతిని గ్రహించునప్పుడు తెలిసినదానితో పోల్చి తెలియని దాని నూహింతుము. అనగా ప్రత్యక్షమున నున్నదాని ననుసరించి పరోక్షమున నున్నదానిని భావింతుము. ఇటులనే భాషయు మొదట మనకు కనబడి ఇంద్రియగోచరమైన వస్తువులకే మాటలు కలిగియుండెను. క్రమేపిని ఈమాటలనే ఆధారముచేసుకొని శ్లేష, రూపకము ఉపమానము, సాదృశ్యము మొదలయిన వాని మూలముగా క్రొత్తవస్తువులకు పోలికల ననుసరించి క్రొత్తమాటలను కల్పించి వాడుచున్నాము. రూపకము (Metaphor) భాషాభివృద్ధికి ముఖ్యాధారము. మనము ప్రత్యక్షముగా అనుభవించలేని భావములను తెలుపుడుచేయుట కిదియే ముఖ్యసాధనము. అందుచేతనే ఏదేని విషయమును బోధించునప్పుడు దీనిని విపులముగా నుపయోగింతుము. దీనివలన మనుష్యుని కంటె కనబడనిది మనస్సు కగబడును. రూపకప్రయోగముచేత ఒకమాటు అర్థభేదముతో వాడుకలోనికివచ్చును. 'ఊపిరి' యన్న మొదట ఉఛ్ఛ్వాసనిశ్వాసము. క్రమేపిని ప్రాణముక్రిందమారెను. 'ఉసురు' సంతాప్రార్థకశబ్దమైన 'ఉస్సు'న ప్రారంభించి సంతాపజనిత బాధ యను యర్థ మిచ్చుచున్నది. ప్రాణమన్న యర్థముకూడ కలదు. 'తెలివి' యనగా మొదట తెలిసికొనవది యని యర్థము. ఇప్పుడు వేరర్థము గలదు. రత్నమనగా రాయి విశేషము, దానియందు శ్రేష్ఠత్వ మున్నది. 'రాజరత్న' మనునప్పుడు రాజులలో శ్రేష్ఠుడని యర్థము వచ్చెను. రాళ్లలో రత్నమెట్లో రాజులలో ఇతడట్లు అని వాడుక ప్రారంభమైనను క్రమేపిని మొదటియర్థమును మరచి శ్రేష్ఠత్వమునే వాడుక చేయుచున్నాము. రాజసింహుడు, రాజశార్దూలము మొదలయిన విట్టివే. మొదట భావగర్భితముగా వాడబడి క్రమేపిని భావార్థకముగా స్పష్టీకరింపబడి రెండు విధముల వాడుక చేయబడుచున్నవి. మొట్టమొదట గోచర పదార్థశబ్దముల చేతనే ఆయా గుణముల నాపాదించి భావార్థకశబ్దములను తెలియ చేయుదుము. తరువాత మొదటియర్థమును వదలివేసి గుణమును తెలిపే రెండవయర్థమునే పరిగణింతుము. పురాతన పురాణగాథలు రూపకసహాయముచేత చేసినకల్పనలే. మనకు తెలియనివానినిగూర్చి తెలిసినవాని యాధారమున యూహింతుము, సూర్యుడుప్రతిదినమునతూర్పు నుంచి పశ్చిమమునకు ప్రయాణము చేయుచున్నాడు. తగిన సాధనసహాయము లేనిచో ఇటువంటి ప్రయాణము సులభసాధ్యము కాదని మన యనుభవము. కాన సూర్యునికి ఒకరథమును ఏడుశ్వములను ఒకసారథిని కల్పించినాము. 'ఇంద్రధనుస్సు' ఇటువంటి గాథనుంచియే పుట్టినది. ధనురాకారముగ నుండుటచే ధనుస్సాయెను. వాన కురియునప్పుడు కలుగును. వాన కింద్రుడు అధిపతి కాన నది ఇంద్రధనుస్సు. ఈ గాథల ననుసరించిన మాటలు ఒకప్పు డర్థపూరితములైనను ఆయర్థమిప్పుడు వానియందు వర్తించదు. అర్థము మారి క్రొత్తమాటలుగ పరిణమించును. ఇట్లు గాథలు భాషనుండి రూపకసహాయమున సృష్టింపబడి క్రొత్తక్రొత్త మాటలను భావములను భాషకు చేర్చును. సాదృశ్యము (Analogy) కూడ భాషాభివృద్ధికి పెద్ద కారణము. ఇది రూపకముతో చాలవరకు సంబంధించియే యుండును. భాషయందు మార్పును కలిగించుట కిదియొక ముఖ్యకారణము [అవిషయమున దీనినిగూర్చి విపులముగ పరిశీలింతము] ఈ పై చెప్పిన విధముల క్లుప్తముగా భావముసంతయు తెలుపు మాటలు సమకూరనప్పుడు వస్తుగుణములను పూర్తిగ వర్ణించు మాటలనే కల్పింతుము. తోకచుక్క, పంచదంకుల చిలుక మొదలయిన వస్తువుల పేర్లు ఇటువంటివి. ఇట్లు అనేకవిధముల అనేకకారణముల ననుసరించి భాషను వృద్ధిపరచుచున్నాము.

(సశేషము)

మాధవస్వామివారి ఆలయంలో ఉత్తరభాగపైన రెండో స్తంభం మీది శాసనము—

శాలివాహన శకసంవత్సర చైత్రశుద్ధగురువారం శ్రీమ త్కృష్ణనామ విజయరామరాజుగారి శ్రీభూపతిరాజువీర ప్రతాపవల్లభరాజు మహాపాత్రులుంగారికి ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగానున్న రాజ్యాభివృద్ధిగానున్న పౌత్రాభి వృద్ధిగానున్న భోగము అల్లబు కొమారుడు మల్లయ గురుమూర్తిని ప్రతిష్ట చేయించెను.

శకం.—లేదు

వల్లయ పదాలు

విశాఖపట్నంజిల్లా యిలాకా గోదవరం తాలూకాలో చేర్చబడు పోతవరంలో కేశవస్వామి ఆలయంలో ముఖమండపం తూర్పు స్తంభంమీది శాసనము—

శార్వరిసంవత్సర అశ్వియుజ శు ౧౫ గురువారం శ్రీమన్మహా మండలేశ్వర అయ్యన్న శ్రీ వద్యాది రాజ్య పరిపాలయిన్న శ్రీ ప్రతాపవల్లభరాజు మహాపాత్రు లుంగారికి విజయీభవయున్న వల్లయపదాలు మహా పాత్రులుంగారు మాకు ఆయురారోగ్యాభివృద్ధిగానున్న అప్పనపల్లెగ్రామమును శ్రీ దుర్గాదేవి వల్లభరాయనికి శిలాభోగానకు యిస్తిమి. ఈగ్రామానకు యెవరైనా తప్పినారు అయిన స్వహస్తాన గోహత్య బ్రహ్మహత్య పాతకాలు చేసిన పాపాన బోదురు. వల్లభరాయల అగ్రహారమలలో ఉపంచేర్చిన పాపాన బోదురు—

శ 1073

మల్లయగొంటి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకా భోగాపురం కొల్లువలసగ్రామ మధ్యను గాలి దిబ్బమీదను నిల్చియున్న పల్లవరాయునిమీది శాసనం—

స్వస్తి సమస్తభువనాశ్రయ విషమ... భుజబలపరాక్రమ పరమమాహేశ్వర పరమ భట్టా రక మహారాజాధి రాజ రాజ పరమేశ్వరం గంగ స్వయంవరలంబిత స్తంభ శ్రీ మదనంత వర్మదేవర ప్రవర్ధమాన విజయరాజ్య శకము ౧౦౭౩ అగు నేటి సంవత్సర ౧౫ శ్రావణమాసమున శుక్ల పంచమియు శుక్రవారమునాడు ... నాడు గంగయిన యన గొంటీశ్వర దేవరకు శ్రీపాద గంగ దేవర ... అఖండదీపములు రెండు మాపలు ౧౮ ... రెండు కాంపులు ఆచంద్రార్కం ... కలవారు. దీని వదపక విఘ్నము చేసిన గంగ కపిల ... వధించిన పాపమునం బడగల వారు—

శ 1055

ఆనందరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకా భోగాపురం రామతీర్థాల సీతారామునిపేట పుత్తూరంగా పర్వతమునకు శ్రీ పద్మనాభస్వామివారి సింహాసనం గ్రామం కొలగాపేటకు ఉత్తరంగానున్న కొండమీద దుర్గాపంచకట్టు మీద వ్రాసియున్న శాసనం—

స్వస్తి సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజు చక్రవర్తి సామంత సామ్యుకాధి విజ యరాజ్య సంవత్సరంబులు ౧౫ స్వస్తి శకవర్షం బులు ౧౦౫౫ అపర్యజితు నామ సంవత్సర పుష్య కృష్ణపంచాదశియు గురువారంనాడు శ్రీఆనందరాజు దేవర శ్రీదుర్గాదేవి అమ్మవారికి ... నాడు పుణ్యతిథిబట్టి నిచ్చిన గొర్రెలు రెండు ... అఖండదీపములు ముప్పది ... ఆచంద్రార్కం నడుపువారు. దీని చెల్లించే వారి...

ధనము చేసిరేని గంగకర్త రెండువేయు కవిలల వధించిన పాపమునం బదువారు. దాతో ధమర్త సత్రోజయం—

శ 1721

బడిపాటి గడ్డెన్న

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకా బాబతు కుమిలిగ్రామంలో దక్షిణంగా బడిపెట్టి గడ్డెన్న మామిడితోటలో పాతివున్న కల్లరాతిమీది శాసనం—

సూర్యుడు—చంద్రుడు

శాలివాహన శకాబ్దాః—౧౭౨౧ దక్షిణాయనే వసంతఋతౌ శ్రావణమాసే శుక్లపక్షే పంచమ్యాం అంగారక వాసరమందు బడిపాటి గడ్డెన్న తటాక ప్రతిష్ఠధర్మము—

శ 1061

అల్యాంచోడ గంగరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం బాబతు మరివలస గ్రామములో ఉత్తరం కోమటి చెర్వు బట్టిలోవున పాతదేవాలయం గిబ్బమీద పాతివున్న రాతిమీది శాసనము—

స్వస్తి శకాబ్దంబులు ౧౦౬౧ అగు నేటి శ్రీమదనంత వర్మదేవర విజయరాజ్య ప్రవర్ధమాన సంవత్సరంబులు ౬౫ అగు శ్రావణకార్తిక శుక్లపున్నమియు గురువారమున విహారవారి విశేయ శ్రీపాదములు గంగాస్నానము సేయు నవసరమున అల్యాంచోడ గంగరాజులు శ్రీపాదములకు విన్నపము చేసి వందు తీర్థదక్షిణలిడ బ్రాహ్మణులకు ధర్మము గాను సాధకము పంపున సోదరి కాళ్యలోపల దివది గ్రమున కొడ్డమైన పురుచెర్వున కుందుల సోమేశ్వరదేవరకు అఖండ వర్తి దీపములు కొండింటికి రెండు పుట్లని నేలమునకు పుట్టెండును ఆచాంద్రార్కగ ముప్పుట్టెండును చెరకి భాగ్యవృత్తి నేల యీ చెర్వు దిగువను ఆచంద్రార్కముగాను పెట్టితిమి. దీని నెవ్వరేని కాలసుపరీక్షులగాదు భిన్నము చేసిరేని గంగకర్త వేయి కపిలలం వధించిన పాపమూనం బడగలవారు.

శ 1061

శ్రీమదనంతవర్మ

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం బాబతు మరివలస గ్రామములో ఉత్తరం కోమటి చెర్వు బట్టి వునపాతదేవాలయం దిబ్బమీద పాతి వున్న రెండో రాతిమీది శాసనం—

స్వస్తి శకవర్షంబులు ౧౦౬౧ అగు నేటి శ్రీమదనంత వర్మదేవర ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబులు ౬౫ అగు శ్రావణశుక్ల పున్నమియు గురువారమున విహార వార విశేయ శ్రీపాదములకు గంగాస్నానము సేయు నవసరమున చోడగంగరావుల రాజులకు విన్నపము చేసి తోట లేని పెదను వాణి పాను గుండెబోయిన విప్రకు గంగదేశమును సారికి నాయకంటిలోను నాచి త్రి నర్తన మనుచర్యున విలని గ్రాప్పించిన చెర్వుదిగువను పుట్టెండు నేల యెనుమూరలు కలగట్టు గోని యింగుల కామినాయకు భట్టినాయకు రామి నాయకు పోతినాయికు కాటమనాయకు చెరకి సవారము రందున నిల్పితిమి. ఇందునం కుందుల సోమేశ్వర దేవరకు నఖండదీపము యాచంద్రార్క మునకుం బెట్టి దీని నెవ్వరేని భిన్నము చేసిరేని గంగకర్త వేయి కపిలల వధించిన పాపమునం బడగలవారు—

శ 1075

చోడ గంగరాజు బాపిరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకు పాలె గ్రామం కన్యాకంవద్ద పడివున్న రాతిమీది శాసనము—

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౦౭౫ అగు నేటి శ్రీమదనంత వర్మదేవర విజయరాజ్య సంవత్సరంబులు ౭౧ అగు శ్రావణ ఉత్తరాయణ ఉత్తరాయణ సంక్రాంతి నుద్యాన్న సమయమునందు యాదేమ వతుప్ర ...రికి సింగమరాజు బాపిరాజు బల్లమరాజు శ్రీ సింహ గంగదేవరకు శ్రీ భుజంగభూషణయు గ్రామవర్ధన గానును నిందుల నందీశ్వర దేవరకు అఖండవర్తి దీపమునకు వుంచను కడితి రాతి నెల పుట్టెండు నివేద్యమునకు ముద్దంను పెట్టిన నెల పెద్దముంగల చెంబును ఔరకి పుట్టెండుగా పెట్టితిమి. యిందుల విశ్వానికి నివేద్యమునకు భూమిరు నేలపుట్టెండు స్థానాధిపతి పుట్టెండు పూజారియైన గంగాధరభట్లుకు యితని భార్యాభోగము పెట్టినం సెలిపందుము యీభూమి ఆచంద్రార్కముగా పెట్టితిమి. ఈధర్మము నడపనివారు గంగకడ వెయిగవి లల వధించిన పాపమునం బడువారు—

స్వదత్తా ద్విగుణ పుణ్యం
పరదత్తాను పాలనం
పరదత్తా పహారేణ
స్వదత్తం నిష్ఫలం భవేత్ ॥

శకం—లేదు

కొమ్మారు అనంతరాముడు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకు పాత్రేడు శివారు శివాజీపాలెంలో అన్న దానం వెంకటరావుగారి యింట్లో వున్న నూతికి వేసి వున్న శాసనము—

విశ్వావసునామసంవత్సర వైశాఖశుద్ధ ౩ లు శ్రీ జాన కివ్యావల నృసింహస్వామివారి కటాక్షంవల్ల శివాజీపాలెందరి కొమ్మారు అనంతరాముడు ధర్మార్థంగా వినియోగపడగలందులకు శ్రీనృసింహ సాగ మని నామం నిర్ణయించి నుయ్యి కట్టించడమయ్యెను.

శ 1075

అనంతవర్మ

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకు శిరిపురం గ్రామంలో దక్షిణంగా కంచాలం వారి నూతివద్దన వున్న రాతిమీది శాసనము—

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౦౭౫ అగునేటి కుంభశుక్ల ౧౦ గురువారం శ్రీమదనంతవర్మ శ్రీపురమున శ్రీరామేశ్వర దేవరకు పావిబాల్యదశ నాదుల కుం గాను పుట్టెండును అఖండవర్తి దీపానకు పుట్టెండును వెరశి రెండుపుట్లునీరు నెలకొట్టెడు వృత్తాన జంగాల పెదకొప్పన సమర్పణంగా నిచ్చెను. నిందులకాని నాయుడు పాతినా బంను జంగను నాయుడు ఆచంద్రార్కం నడుపగలవారు. యిందును విఘలం చేసినేని గంగకడ వెయిగవిలల వధించిన పాపమునం బడువారు—

శ 1727

చిల్లరిగె రామయ్య

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం తాలూకు క॥ విజయనగరంలో అయ్యకోనేటి పడమట కట్టిన వున్న రాతిమీది శాసనము—

స్వస్తి శాలివాహన శకవర్షంబులు ౧౭౨౭ అగు నేటి వర్తమాన క్రోధినామసంవత్సర శ్రావణ బ. ౧౩ గురువారమున శ్రీ..............................
ఆశ్రమాంగాను శ్రీవ్యాసపాటి నారాయణగజపతి

రాజ మహారాజులుంగారికి విశేషముగాను చిల్లరగె రామయ్య లక్ష్మీబాయి కట్టించిన సోపానములు.

స్వదత్తా ద్విగుణం పుణ్యం
పరదత్తాను పాలనం
పరదత్తాపహారేణ
స్వదత్తం నిష్ఫలం భవేత్ ॥

శ 1775

జంగంపత్రి బుచ్చయ్య

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం బాబతు క॥ విజయనగరంలో సంతపేటలో పడమగా జంగం బుచ్చయ్య తవ్వించిన నుయ్యికి అంటించి చిన్న గోడమీది శాసనము—

స్వస్తిశ్రీ మదుమా మహేశ్వరార్పణంగాను నారాయణ గజపతిరాజు మహారాజులుంగారికి విశేషంగాను జంగంపత్రి బుచ్చయ్య యాలింగయ్య తవ్వించిన నుయ్యి స్వస్తి శాలివాహన శకాబ్దాః ౧౭౭౫ విరోధికారినామసంవత్సర శ్రావణబ౫ గురువారం—

శకం—లేదు

అనంతవర్మ

విశాఖపట్నంజిల్లా యిలాకా గుడివాడ తాణాలోచేరిన గుడివాడ గ్రామం నడివీధిలో పాతివున్న నల్లరాతిమీది శాసనం—

స్వస్తి సమరముఖానేకరిపునృపమర్దన భుజబల పరాక్రమ పరమ మాహేశ్వర పరమ భట్టారక మహారాజాధిరాజ రాజరాజ రాజపరమేశ్వర గంగాన్వయాలంబన స్తంభ శ్రీమదనంతవర్మ దేవ ప్రవర్ధమాన విజయరాజ్య సంవత్సరంబులు ౫౫ శ్రావా మేష సంక్రాంతియు మంగళవారము నాడు మీదలుగా సైన్యగభట్టకస్వామియు గంగళ సీయమాయ కొండను పట్నయుబ నాగములును గుడివాడ గోకర్ణేశ్వర మహాదేవరకు అఖండదీపమునకు బచ్చుపేటంగల పెట్టి శరుకచ్చిన పినయు రామలంయ్యక్షేత్రగా కూలిఖాటమున నెలరెండు నాడు కలుగంగాను.

కొడుకుసూటిలయు నెలదప్పకుండా బెట్టంగలవారు ఈ దూతయోహి పెట్టినా గుడివాడగల యంతకాలము ఈధర్మ మెవ్వరేని విఘ్నము జేసిన వారు గంగకడ్డ వేయి గవిలు వధించిన పాపమున శిహాణజేసిన పాపమునం బోవంగలవారు.

శకం—లేదు

చెడిప నాయకుడు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం బా॥ గుడివాడ తాణాలోచేరిన క॥ గుడివాడ గ్రామం నడివీధిలో పాతివున్న నల్లరాతిమీది శాసనము— రెండవప్రక్క.

స్వస్తి సమరముఖానేక రిపునృపమర్దన భుజబల పరాక్రమ పరమ మాహేశ్వర పరమ భట్టారక మహారాజాధిరాజరాజ పరమేశ్వర గంగాన్వయావలంబిన స్తంభ శ్రీమదనంతవర్మ దేవరవిజయరాజ్య సంవత్సరంబులు ౧౧ శ్రావణ ఉత్తరాయణ సంక్రాంతి కాలమున గుడివాడ గోకర్ణరాజ నారాయణేశ్వర దేవరకు నిందుల వృత్తి కాపయిన భూమినాయక చెడిప నాయకుల సమ్ముఖముతో రాజనారాయణ సమ కట్టిన నాలుగల చెర్వు పడమట కొండయ్యకు నివేద్యమునకు పడిచి ఇరువృత్తి గండభూమి యీగవు తంపులోను గండికయు స్త్రీ పరుణవృత్యర్పతచ్చయములో వారతికి నందకదివిలోనుంచి పురానమటిప్ప రాజులకు భుజకార్యవసా నిచ్చితిమి—

ఇక్కడనుంచి అక్షరములు అగుపడోయునవి.

సన్యాసిగారు తమకున్నూ తాంబూలం ఇచ్చినట్టుగా కథనంచేం పెట్టినారు. అప్పుడు బుర్రాబుచ్చన్నగారిని మాంచి పంతులుగారు అడిగినమాటలు. మీ రాజాలు ఏమిచేస్తున్నారు అని అడిగితే మా రాజాలు మీరు వస్తారని పందిళ్ళు పాకలు బాగ్రత్త చేస్తూ వున్నారు. అని చెప్పినారు. ఇంత చమత్కారముస్నా విజయరామరాజా సీతారామరాజాగార్లు రా దలుచుకుంటా రాకపోయినారన్న కోపంచేసను యీమాటలు పంతులు అన్నారు. గనుక అందుకు బుచ్చన్నగారు అనేకవిధాల సంతాయించినా గనుక జోగిపంతులుగారు సెలవు ఇచ్చిన మాటలు. దొరవారు వచ్చినా దొరరాకపోయినా పెద్దశిరస్సులు మీరు వచ్చినారుగనుక మీయొక్క దర్శనం దొరకడం మాకు వ్యాసుల దర్శనం చేసినట్టు అని నిందా స్తోత్రం చేసినారు. అతని మీరుఅంతా కలుసుకొని విజయనగరం వచ్చి ప్రవేశించి తదనంతరం బుచ్చన్నగారు యీ సమాచారం యావత్తూ రాజుగారితో మనవి చేసి అతను చెప్పిన సంగతులు యేమంటే పంతులుగార్ని ఇక్కడికి తీసుకురావడానికి బహు ప్రయాస అయినది గనుక ఇప్పుడు మీరు తాంబూలాలు ఇవ్వడందగ్గిర యుండూ తెనుకా విచారిస్తే పని జరగదు. ఇదిగాక యెటువంటివారికియినా తాంబూలం ఇస్తే తప్పుగాని బ్రాహ్మణికి ఇస్తే తప్పులేదన్ని మీ చేత పూజింపబడడానికి అర్హులుఅని మనవి చేసుకుంటే అమాటలకు రాజాగారు మరి యెన్ని అయినా తాంబూలాలు యిస్తే అక్కరలేదు గాని అతనికి ఇవ్వడానికి సందేహం యేలాగంటే ఇతని మంత్రి కోమటివాండ్ల కరణం ఇతనికి అధికారం వచ్చినది తాంబూలం ఇస్తే లోకులు మంచిపని అని అనుకోరేమో. ఇంతటా విచారించు తామువాళ్ళను [illegible] జోగిపంతులువారికి కలు రాజాగారి దగ్గిరకు వచ్చి మాట్లాడిన ఈ తాంబూలాల మాటలు [illegible] అడిగినారు. అందుకు రాజాగారు అన్న మాటలు. బుచ్చన్నగారు సెలవు ఇస్తారని చెప్పి అతని [illegible] బుచ్చన్నగార్ని [illegible] మాట్లాడించినారు.

యేమంటే జోగిపంతులు రాకముందు రాజాగారు లేదనిలేదు వచారీ చేస్తూవున్నట్టుగా వుంటారు. ఆసమయంలో పంతులుగారు వస్తే ఇద్దరూ కూర్చుండవమ్మను. అని బుచ్చన్నగారు మనవి చేసినారు గనుక ఆమాటలకు వారలకేలకు మించి సమస్కరించక జోగిపంతులుగారి దగ్గిరకు పోయి యీ మాటలు యావత్తూ మనవి చేసేసరికి చాలా కోపం వచ్చి ఇంత అమర్యాదమయింది మాకు తెలియలేదు. అంటూ నిందా విచారించుకొని ఇది మాకు క్షేమం కాదని కపురు పంపించినందుకు వారు అన్నమాటలు, మీకు ఇంతయొక్కన మాటలకు నిమిత్యం లేదు. మీ మంత్రి కోమటివాండ్ల కరణముగాని మరివకటి కాదు. ఇప్పుడు మీరు జాతులవారితో కూడా రాగాసే పూడిపస్తారా బ్రాహ్మణి కృతీకరించేవన్ను బహుకోపంవచ్చి శతాయించినది. కళింగ సర్కారుకూడా యిజారాచేసి మిమ్మును శేయదస్తులోకి తేకపోతే నా పేరు జోగిపంతులు కాదని ప్రతిజ్ఞ పలికినారు. ఈమాటలకు పూసపాటిరాజా అన్న మాటలు. నీకు అంత అగచేతికి పట్టువచ్చి నీమాకే జాతులవారు అంత కాయుంచేస్తే జాటికి నీకు ఇక్కడే మరణం సంభవిస్తుంది. అని సెలవు యిచ్చినారు. ఇట్లా వుభయులకు ప్రతిజ్ఞలు జరిగి తవారు భ్యాపిరోధంగా వుంటూవచ్చినది. జోగిపంతులు జీవాత్మకై ఉన్నది నాకు యీ సమస్తానాన్ని గురించి వంకరభాయువలె వని విచారిస్తూ వుండేవాడు. యిన్నిటికి పీరి అదృష్టం నక్కగా వున్నది. మరేమీ వంకరలో వచ్చినదికాదు. తదనంతరం యీ షష్టి సనస్సులో వుంచుకొని సీతారామరాజాగారు దన్నపట్నం ఇచ్చినప్పుడు వచ్చినారు తిమ్మరాజాగారు మొదలయ్యి ఉపాంబార్లను దెబ్బకొట్టి జోగిపంతులువారి తమ్ముడు వెంకట్రాయనింగారు, వ్యవహారం చేసేటప్పుడు యీబ్రాహ్మడు మన రాజ్యంగాలు యావత్తు చెప్పి సమస్త పోగొట్టి మన వర్తులయొక్క మానమర్యాదలు తీసివేసి గాదని యీ తీరున బోధించి వెంకట్రాయనింగార్ని [illegible]

దినములు ప్రాయించినారు. యీ జనాలు వ్యాలు యిక్కడ విసరి తదనంతరం విజయరామరాజు శీతారామరాజు గార్కి విరోధంవచ్చి శీతారామరాజు చెన్నపట్నం వచ్చినారు. అప్పుడు విజయరామరాజు గార్కి ప్రభుత్వం స్వాధీనంచేసినారు. శ్రీ చెన్నపట్నంనుంచి విజయనగరం ప్రవేశించినారు. అతను కుంఫిణీవారికి యివ్వ వలసినది యివ్వక కొన్ని అతిశయమైన యిన్నే ఆయుధాల హింసాయిచ్చాల జమాబందీగా యింకా యిన్నివిన్ని తెచ్చుకుంటూవుండేవారు యీలోపయినం శీతారామరాజుగారు చెన్నపట్నం వచ్చినప్పుడు జగన్నాథరాజు వసారా వచ్చి తాను కన్న యితన్ని స్వయము చేయించదనలెవని శీతారామరాజు అన్ని సంగతులు; తానుమెంటులో వెళ్ళాడి తిరుగా యింట్లో వారికి ఆపనయాంలో జగన్నాథరాజు పోయి అలోచ్చి మాటత్తూ తన కొట్టి తనకు హితవుచేస్కుంటూ యుండేవారు. యీలాగున్న మూడు నెలలు జర్గినది. శ్రీ పఖడీనం పట్టు స్వాయిదుచేయించి కళింగదేశాలలోకి పంపించే పట్టు మార్గంలో అభిప్రాయాలను దగాచేసి పరారి అయినట్లువారి దేశంలో ప్రవేశించి అక్కడి ఖర్చులు జాగ్రత్తచేస్తుని శ్రీరంగపట్నం పోయి హైదరును కల్సుకొని మాట్లాడి కళింగదేశములోకి వస్తూ మట్లవారి దేశంలోకివచ్చి సైనికసమూహముతో మకాం చేయించి పరలోకగతుడయినారు. యితను చేసిన కోపవాగను కుంఫిణీవార్కి కళింగదేశం రుజు తొలగింది. శ్రీ రాజావారి తిరుగా విజయరామరాజు శీతారామరాజుగారు యిద్దరూ చెన్నపట్నం వచ్చినారు. అప్పుడు శీతారామరాజుగారు వాటికి నొట్టి తొమ్మిదింటికూ రూపాయిల్లు జమాబందీ సిద్ధము చేసుకున్నారు. శ్రీ యీ నర్సింహారావు పుత్తోగస్థులు ఘటికులయ్యినారు. పొగాకు చిన్నయ్యగారు, గంజాం అప్పాజీరావు జంపన జగన్నాథరాజు, కుసుంబాను వెంకట్రాయ మొదలయ్యినారు అంతా పరలోకగతులయినారు. యీ దినములలో విజయరామరాజుగారి కర్త దివాను

దింక్పుంటా శీతారామరాజు యీరాదీన బహుప్రతిష్ఠ జరుగు యితను తాలూకాలో అర్థజయచేసినట్లున్న యితనిదినములలో పండినట్లున్న యీరాది ప్రభుత్వంలోను లేదు. యీ శీతారామరాజు జమాను దివానుగిరీ చేసి సాధారణసంవత్సరములో పరలోకగతుడై కఠింది పోయినారు. శ్రీ కుసుంబాను వెంకట్రాయ కుమారుడు వెంకటపతిరాజు గారు దివాను అయినారు. అతను ఆయుధ సంగాను దివానుగిరీచేసి కుంఫిణీవార్కి బాకీయిచ్చి వేసి బుస్సీచేసినారు. యిక్కడి వార్డుంగా సమస్థానం జమీదార్లకు చేర్చి రామచంద్ర ముఖ్యన తెలుగువ్రాంతాలం వ్రాసియిచ్చి తమను రామయోగి గుమ్మా చెవులూ కొరబడిపోయినారు. యీసాహెబ్ద్రోహాలం చేసి తెలుగుదేశాలు ధనదం తుదకు తాగా ఎవరూ ముఖుడి మూసుసరావ్యగనులు వ్రాసంతగిరి అంయుతోటి అక్కడి ప్రజలు పారిపోయినారు.

యీ రాజా చేస్కి ధర్మాలున్నా యితని చరిత్రలున్నా బహు విస్తరంగా యుండెను. యేమంటే ప్రొద్దున్నే లేచి తర్పణ సంధ్యావందనాదికృత్యములు తీర్చుకొని నిత్యమున్నూ గంగాస్నానంచేసేవారు. కొన్నిదినములు సముద్రస్నానంచేసేవారు. మరికొన్ని దినములు సాధారణసంవత్సరంలో దుర్గిరాల కామరాజును కాశీకి పంపించి ప్రయాగగంగ తెప్పించుకొని స్నానంపానంచేస్తూ గంగతోటి జర్గినున్నారు. ప్రతిదినమున్నూ నాలుగు సాళ్ళగా మహాదానములుచేస్తూవుండేవారు. సాళ్ళగామంగికి రెండు పరహాలు దక్షిణ సాళ్ళగామం రవరహాలు యీప్రకారం యిచ్చేవారు. యిదిగాక శాశ్వతపత్రం చూసుకొని వచ్చినా కావలసి గికి ఆయుధునపరహాలవంతున యిచ్చేవారు. యిది నిత్యకర్మ యిదిగాక ఆకేక మంత్రి పిడికిళ్ళ తోటి యీవర్కి భాగ్యవుత్తంత నాళ్ళు యిచ్చేవారు. తిరుపత్తింరం వచ్చే శ్రీరంగమ్మ వారికి విస్తారం స్వయంపాకాలు మొదలైన్నాది యిచ్చేవారు. బయట సవారీ వచ్చినప్పుడు అక్కడనుండి కొంతింతటమంది భాగ్యవంతుడి రాజుగారి మొదట

పెద్దవారు. ఉత్సవాస్థాలకు తెచ్చి వచ్చి చేసేదు. యీ దాక్షిణ్యాన్ని అక్కమంది కు చేస్తు అయినారు. యీమహారాజు నగరాల్లో చెయ్యడం మాకొని యే దలుపద్దగార్కి కుప్పచేసి తిని యిచ్చేవారు. గాని సెలవు పెట్టడం లేదు. అర్థంపట్లను బ్రాహ్మణులపట్లను యింత విరక్తివున్న రాజు యికు పుట్టలేదు. రుణా ము ప్రొద్దుకు విశ్రాంతినాలు అనుష్ఠానం యీవత్తూ అయ్యేది. తరు భోజనం వరకు ఘడియలకు అయ్యేది. మరి ఘడియలకు పండుకుండి లేచి. రుణాను సేపు జపం చేస్తు వేనారు. తరు విద్యార్థులు వత్తురుగా వారితో వాళ్లు ఘడియలు అయితే వచ్చిగ్గా యి అయినా ప్రసంగం అయ్యేవరకు నాస్తిసుఖోక్తా చేస్తు వేవారు. మధ్యాహ్నం విచారించడం బహు దివా ప్రా వచ్చినాడు గాని అతిపర్న దినములు దివారాత్రి పకలపనులు మానుకుపోయ్యేవారు. రాజుగారు ధర్మం కాయుపమున్న యిన్యాపమున్న సజ్జనసాంగ త్యమున్న యిది మాత్రం విడువకురు. యీరాజు రూపరిని నమ్మినా బహుసమ్మకం గాని తనుగా అపనమ్మిక లేదు. కిరీటం పెట్టడం దసరాకు మాత్రం ధరించేవారు. కంఠిక్కు బహుమాపరి, ఆజానబాహు. కళింగరాజ్యంలో యింత చక్కనివారు లేరు. అన్న ప్రసిద్ధి. దస్త్రా పూజలుపుణ్యమున్నారంటే బహు గుర్రగా వేసేవారు. యుద్ధరంగమందు పిరికిబుద్ధిలేదు. యీలాగంటి చర్యలు యిదుగాక యీరాజు వొక నాడు యింట్లో వున్న పత్రికాలు యీవత్తూ తెప్పిం చి అందులో వున్న పత్రకాలు అన్ని యేర్చి పఖపత్రి కం చేయించినారు. దగ్గిర వున్నవారు యీపత్రికం యేమిటి అని అడిగితే నాకాయన బాబుగారి ఆజ్ఞ అన్నారు. మరి నాళ్లు ఘడియలుకు జగన్నాథం అర్పించేవర్కు దినాంతేలు వెదిలయ్యే వారు యీం దువారి యింత విరక్తి విచారించినారు. యింకా చిన్నవాండ్లు వున్నారు. అని యింతపనులు విచారిం చలేదు. అతనిక్కు రాజుగారు చినవప్పు వర్త లేలపుయిచ్చిన మాటలు. మేము వఖవాళులా చెబు తూ వున్నామే. వినయన్నాము. యేమంటే రాజ్యం మాకు అనుగ్రహం రావడం పెద్దవాళ్లు అడిగా వుండగా అట్లాగను కుంటూ వున్న మమ్మల్ని తీసుక్కు వచ్చి పట్టం కట్టినారు. వారిక్కుని గనుక్క భా గ్యం మం దిగా రాజేస్తుంది. మనంచేసేది యేమి వున్నది గనుక్కయీజగనకుయీ సంస్థానంయిదిరక్కు ను తపందిగ్రామార్పణ చేసినారు. యిలాగను యిమమత్తు లు యీనత్తు ముదలయ్యే వస్తువులు పట్టుకపో యివారు లేదు. యింతవరకు సంపాదించ మాకు వుంటే పోయినారు. గనుక మేము మాత్రం యీవస్తువు లు మాతో కూడా పట్టుకపోతాము నాడన్నా రు. యిట్లా అటువంటి వున్న వస్తువులు అన్ని కన్న ళ్లు కనుఅయిన యీవత్తూ చెప్పించి కొన్ని బ్రాహ్మణులక్కున్నూ కొన్ని దేవస్థలాల్లు యిట్లా ప్రదానంచేసినారు. తరు దగ్గరవున్న అందరూ యీ మానం యేమిటవడానక్కు అనుకూలం కాదనుకొని పూరితే వున్నాడు. యీమహారాజు తర్కోటు దక్కి నతర్వాతను, కళింగదేశం సలక్షై లక్షల రూపాయి లదాకా దస్తుఅవుతూ వచ్చినది. పంటలు విస్తరిం చి పండించి. యెన్నడూలేని ఫలంవచ్చింది. యీతీ రుగా అయ్యే అకారం పోయిందాకా జర్గింది. ఇటు తరువాతను మించేవారు దేశం ఆక్రమించిన తరువాతను రూపాయికొను భూమి అర్ధరూపాయి జమ వచ్చేటప్పటికి దుష్కరం అయినది. పంటలూ తక్కువ. గిరకాసు పండే భూమి అగరతిసెను. పం డేది. బహుమ స్తు అయిన కుమారుడికి తిరంగా దేశం యిచ్చినారు. ఇప్పుడున్నూ తక్కువపంటలు పండుతూ వున్నది గాని యిమపటవలె భూములు ఫలించడం లేదు. మునుపు ఇంత అర్ధజమ చేసుక్కుని కా పుల్లు. పాలు అని ధాన్యరాశిగా ఇచ్చేవారు. గను క కాపురం బహు సుఖపడేవారు. యిప్పుడు ఉపా యంతాలు రహితములు పాలూ కూడా దినంచెల్లాం పుణ్యయమున్నప్పటికి కొందరు జమఅయ్యే అర్ధాన్ని సగం జమ అవుతుంది. ఇట్లా భూములు ఫలించక పోవడం ప్రభుత్వాలు చేసేవారికిన్ని కరుణల్లాను లేకపోయినందునను భూములు తగినట్లు ఫలి స్తు గాని అవశ్యం ఫలించవు.